# విలేకరులు కావలెను

## సూర్య దినపత్రికలో పనిచేయుటకు

వైరా రూరల్, మధిర రూరల్, సత్తుపల్లి రూరల్, వేంసూరు కు విలేకరులు కావలెను.

వివరాలకు : పసుపులేటి సత్యనారాయణ, ఖమ్మం జిల్లా బ్యూరో
సెల్: 9182039525



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం 14, ఫిబ్రవరి 2024

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం




# ఈశ్వరమాదారం మత్స్యకారులను ఆదుకోవాలి





2 లో..

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్**

మండలంలోని ఈశ్వరమాదారం గ్రామంలోని ఈశ్వరమాదారం రాజుపేట మొగుళ్ళ చెరువులో ఈ సంవత్సరం నీళ్లు లేక పూర్తిగా అడగంటిపోయి చిన్న మడుగును తలపిస్తుందని మత్స్యకారులు ఆవేదన చెందుతున్నారు. సుమారు 65 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువులో మత్స్యకారుల సహకార సంఘం ఆధ్వర్యంలో సుమారు మూడు లక్షల రూ. వెచ్చించి లక్ష చేప పిల్లలను 2023 ఆగష్టు నెలలో విడుదల చేశామని ఈ సం.సాగర్ జలాలు విడుదల చేయని కారణంగా జనవరి 2024 నాటికే నీళ్లు దాదాపు అడుగు అంటిపోయి సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో కూడా నీళ్లు లేక చిన్న కుంటను తలపిస్తుంది.

## చిన్న కోరుకొండి గ్రామంలో 45 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

2 లో..



## మాతృ మరణాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



2 లో..

## సైనిక సంక్షేమ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



2 లో..

## ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం కలెక్టర్, ప్రభుత్వ వైద్య కళాశాలలోని ప్రిన్సిపాల్ ఛాంబర్ లో వైద్యాధికారులు, వివిధ విభాగాల అధిపతులతో వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల మంజూరుతో, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సేవలు మరింతగా మెరుగవ్వాలన్నారు.



2 లో..

# ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

వైద్య కళాశాల రాకముందు 90 మంది వైద్యులు ఉండగా, ఇప్పుడు 113 మంది ఉన్నారని, స్టాఫ్ నర్సులు 147 మంది ఉండగా, ఇప్పుడు 230 మంది ఉన్నారని ఆయన తెలిపారు. ప్రసవాలు పెంచాలని, నెలకు 1000 ప్రసవాల లక్ష్యం చేరాలని అన్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఆసుపత్రిలో 2 టిఫా పరీక్ష యంత్రాలు, 5 గురు రేడియాలజిస్టులు ఉన్నారని, ప్రసవాల సంఖ్య మేరకు టిఫా పరీక్షలు చేపట్టాలన్నారు. స్కానింగ్, సిటీ స్కాన్ పరీక్షలు పెంచాలని, టిఫా, స్కానింగ్ పరీక్షలకు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను సమన్వయం చేసుకోవాలని అన్నారు. ప్రధాన ఆసుపత్రిలో ఎంఆర్ఐ మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆప్తమాలజీ, ఆర్థోపెడిక్, సర్జరీ తదితర విభాగాల్లో సాధించిన పురోగతిపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లాపరోస్కోపి సదుపాయానికి చర్యలు తీసుకోనున్నట్లు ఆయన అన్నారు. డాక్టర్లు అందుబాటులో ఉన్నట్లు, పరికరాలు సమకూర్చుతున్నట్లు, సేవలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల అవసరాల దృష్ట్యా భవనాల నిర్మాణానికి స్థల సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఇప్పుడు కళాశాల నిర్వహిస్తున్న ప్రదేశంలో భవనాల నిర్మాణానికి స్థల సమస్య ఉందని, ప్రస్తుతం కళాశాల నిర్వహణలో వున్నదని, భవన నిర్మాణానికి సమయం పడుతుందని, ఆలోగా తరగతుల నిర్వహణ, భవన నిర్మాణాలు ఏకకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నర్సింగ్, పారా మెడికల్, ఫిజియోథెరపి కళాశాలలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి రానున్నందున, భవిష్యత్ అవసరాల దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఎంబీబీఎస్ రెండో సంవత్సరం ల్యాబ్, లెక్చర్ హాళ్లు, అవసరం దృష్ట్యా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, డిసిహెచ్ఎస్ డా. వెంకటేశ్వర్లు, డిఎం అండ్ హెచ్ఓ డా. రాములు నాయక్, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వరమాదారం మత్స్యకారులను ఆదుకోవాలి



దీంతో కేజీ,కేజీన్నర బరువు రావాల్సి ఉండగా ప్రస్తుతం కేవలం రెండు వందల గ్రాముల వరకు కూడా అభివృద్ధి కాలేదని ఆవేదన చెందారు. దీంతో సుమారు 30 కుటుంబాలకు చెందిన వంద మంది ప్రజలు ఈ చెరువుపై ఆధారపడి జీవించే వారమని నీళ్లు అడుగంటంతో చేపల వేట ఈ సంవత్సరం సాగదని, దీంతో ఉపాధి లేకుండా పోయే పరిస్థితి దాపురించునుందని ఆవేదన చెందుతున్నారు. పైగా ఈ మాత్రం కూడా నీళ్లు నిలువకుండా చెరువు లోతట్టు ప్రాంతంలో దాదాపు 15 మంది రైతులు బావులు, బోర్లు వేయించుకొని విద్యుత్ మోటార్ల ద్వారా తమ వ్యవసాయ భూములకు,వరి పొలాలకు నీటిని ఎడేశ్చగా వాడుతుండటంతో భూగర్భ జలాల మట్టం బాగా తగ్గి చెరువులోని నీళ్లు త్వర, త్వరగా భూమిలోకి ఇంకిపోవడంతో శర వేగంగా చెరువులోని నీళ్లు లేకుండా పోవడం మూలంగా చేపల వత్తిడి పెరిగి, ఎండ వేడి పెరగటంతో కొన్ని చేపలు అక్కడక్కడా మృతి చెందుతున్నాయి. దీంతో మేము లక్షల్లో నష్ట పోవాల్సి వస్తుందని రోదన చెందుతున్నారు. అనధికార నీటి వాడకం మూలంగానే మరింత నష్టంపోవాల్సి వస్తుందని సంబందిత అధికారులు ఈ విషయం పరిశీలించి మత్స్యకారులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

వైద్య కళాశాల రాకముందు 90 మంది వైద్యులు ఉండగా, ఇప్పుడు 113 మంది ఉన్నారని, స్టాఫ్ నర్సులు 147 మంది ఉండగా, ఇప్పుడు 230 మంది ఉన్నారని ఆయన తెలిపారు. ప్రసవాలు పెంచాలని, నెలకు 1000 ప్రసవాల లక్ష్యం చేరాలని అన్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఆసుపత్రిలో 2 టిఫా పరీక్ష యంత్రాలు, 5 గురు రేడియాలజిస్టులు ఉన్నారని, ప్రసవాల సంఖ్య మేరకు టిఫా పరీక్షలు చేపట్టాలన్నారు. స్కానింగ్, సిటీ స్కాన్ పరీక్షలు పెంచాలని, టిఫా, స్కానింగ్ పరీక్షలకు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను సమన్వయం చేసుకోవాలని అన్నారు. ప్రధాన ఆసుపత్రిలో ఎంఆర్ఐ మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆప్తమాలజీ, ఆర్థోపెడిక్, సర్జరీ తదితర విభాగాల్లో సాధించిన పురోగతిపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లాపరోస్కోపి సదుపాయానికి చర్యలు తీసుకోనున్నట్లు ఆయన అన్నారు. డాక్టర్లు అందుబాటులో ఉన్నట్లు, పరికరాలు సమకూర్చుతున్నట్లు, సేవలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల అవసరాల దృష్ట్యా భవనాల నిర్మాణానికి స్థల సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఇప్పుడు కళాశాల నిర్వహిస్తున్న ప్రదేశంలో భవనాల నిర్మాణానికి స్థల సమస్య ఉందని, ప్రస్తుతం కళాశాల నిర్వహణలో వున్నదని, భవన నిర్మాణానికి సమయం పడుతుందని, ఆలోగా తరగతుల నిర్వహణ, భవన నిర్మాణాలు ఏకకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నర్సింగ్, పారా మెడికల్, ఫిజియోథెరపి కళాశాలలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి రానున్నందున, భవిష్యత్ అవసరాల దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఎంబీబీఎస్ రెండో సంవత్సరం ల్యాబ్, లెక్చర్ హాళ్లు, అవసరం దృష్ట్యా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, డిసిహెచ్ఎస్ డా. వెంకటేశ్వర్లు, డిఎం అండ్ హెచ్ఓ డా. రాములు నాయక్, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తరామదాసు విద్యత్ కళాపీఠం వారి సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగుతున్న రామదాసు జయంతి ఉత్సవాలు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని రామదాసు ధ్యాన మందిరంలో పరమ భక్తగ్రేసరుడు కంచర్ల గోపన్న (భక్తరామదాసు) జయంతి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రెండో రోజు కూడ నిర్వహించారు. భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా కలెక్టర్ పాలన యంత్రాంగం, భద్రాచలం శ్రీ సీతారామచంద్రాస్వామి దేవస్థానం,మరియు శ్రీ భక్తరామదాసు విద్యత్ కళాపీఠం వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. స్తపస్వర సంగీత కళానిలయం కు చెందిన విద్యార్థులు రామదాసు కీర్తనల గానం విశేషంగా ఆకట్టుకున్నాయి. సుందరకాండ పారాయణ భద్రాచలం కు చెందిన కళాకారులు ప్రదర్శించారు. హైద్రాబాద్,ఖమ్మం, వరంగల్, నేలకొండపల్లి ప్రాంతాలకు చెందిన కళాకారులు ప్రదర్శించిన కళాప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. రెండో రోజు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి సామితి రమేష్,విద్యత్ కళాపీఠం,భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్స్ రిజల్ట్ లో హార్వెస్ట్ విజయభేరీ



ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్..జెఇఇ మెయిన్స్ ఫస్ట్ విడత వెలువడిన రిజల్ట్ లో హార్వెస్ట్ స్టూడెంట్స్ విజయభేరీ మోగించారని హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్ తెలిపారు. వంద మందికి పైగా స్టూడెంట్స్ అడ్వాన్స్డ్ ఎగ్జామ్ కు క్వాలిఫై అయినట్లు తెలిపారు. వీరిలో 8 మంది స్టూడెంట్స్ 99 శాతం పైన ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. వి.జస్వంత్ (99.87),ఎ. జిగ్నేష్(99.87), జి.రాజ్ వర్ధన్(99.83),ఎన్. అనిష్(99.78), వి.విశ్వతేజ(99.70),కె.ప్రణయ్(99.39),టి.అభినవ్(99.25), ఆర్.సాయి సుజయ్ (99.20) పర్సంటేజ్ సాధించి అగ్రభాగాన నిలిచినట్లు తెలిపారు. ఐదుగురు 98 శాతం,ఆరుగురు 97 శాతం,ఏడుగురు 96 శాతం పైగా సాధించినట్లు పేర్కొన్నారు. 43 మంది స్టూడెంట్స్ 97 శాతంపైన రిజల్ట్ సాధించినట్లు తెలిపారు. వేల్పుల జస్వంత్ 99.94 శాతం,మిల్లి జిగ్నేష్ 99.86 శాతంతో రిజల్ట్ సాధించడం గర్వంగా ఉందని స్కూల్ ప్రిన్సిపల్ ఆర్.పార్వతి రెడ్డి తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్టూడెంట్స్ ను పి.రవి మారుత్,ప్రిన్సిపల్ ఆర్.పార్వతి రెడ్డి అభినందించారు. రెండవ విడత జెఇఇ మెయిన్స్ లో బెటర్ రిజల్ట్ సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.యి.రెండో రోజు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి సామితి రమేష్,విద్యత్ కళాపీఠం,భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కోరుకొండి గ్రామంలో 45 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (13) :**

మండల పరిధి చిన్న కోరుకొండ గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున సుమారుగా నాలుగు గంటల సమయంలో బొలెరో వ్యాన్లో ఏపి - 39- యు జి 9514 , 45 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యాన్ని జగింతి గ్రామం , వీర్లుపాడు మండలానికి చెందిన,కాజా మల్లికార్జునరావు , కాసిపోయిన వెంకటేశ్వరరావు, గా గుర్తించారు. ఇకపోతే చిన్న కోరుకొండి గ్రామానికి చెందిన కరుకుల్లా నరసింహారావు, ను కూడా అదుపులో తీసుకుని ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## సైనిక సంక్షేమ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

ఖమ్మం, (సూర్య, బ్యూరో): సైనిక సంక్షేమ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్, సైనిక సంక్షేమ భవన నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. భవనంలో విద్యుత్, టైల్స్, కలరింగ్ పనులు చేయాల్సి ఉందని, పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. మూడో అంతస్తు నిర్మాణానికి, లిఫ్ట్ కొరకు టెండర్ ప్రక్రియ చేపట్టి, మూడు రోజుల్లో పూర్తిచేయాలన్నారు. నిర్మాణాన్ని మార్చి నెలాఖరుకు పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా సైనిక సంక్షేమ అధికారి కె. శ్రీరామ్, పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ డిఇ రాందాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు

## మాతృ మరణాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలి





ఖమ్మం, (సూర్య బ్యూరో ):జిల్లాలో మాతృ మరణాలను నివారించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్, ప్రభుత్వ వైద్య కళాశాల సమావేశ మందిరంలో మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రసవ సమయాన వివిధ కారణాలతో మరణిస్తున్న గర్భవతులకు మెరుగైన వైద్యం అందించి సంరక్షించాలని తెలిపారు. దేశంలో మాతృ మరణాల రేటు 52 ఉండగా, తెలంగాణ లో 42, ఖమ్మం జిల్లాలో 45 ఉందన్నారు. జిల్లాలో ఏప్రిల్, 2023 నుండి జనవరి, 2024 వరకు 9 మాతృ మరణాలు సంభవించినట్లు, మరణానికి కారణాలు, ఇట్టివి పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ వైద్యాధికారులతో సమీక్షించారు. వైద్యాధికారులు చికిత్సపై సలహాలు చేస్తూ, పోషకాహారం తీసుకొనేలా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రసవానంతరం బాలింతలను 45 రోజులపాటు పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. జిల్లాలో వంద శాతం గర్భిణుల వివరాలు నమోదు చేయాలన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు జరిగేలా చూస్తూ, ఐరన్, ఫోలిక్ మాత్రలు అందించాలని తెలిపారు. గర్భం దాల్చినప్పటి నుండి నిరంతరం పరీక్షలు చేసి రక్తహీనత బారినపడకుండా గర్భిణులను కాపాడాలన్నారు. కుటుంబ నియంత్రణ పై కౌన్సిలింగ్ చేయాలని ఆయన తెలిపారు. గర్భిణుల ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కార్యక్రమాలను విస్తృత పరచాలన్నారు. వైద్యులు దైవంతో సమానమని, రోగులు పూజిస్తారని, ఆ వృత్తికి వన్నె తెచ్చేలా సేవలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, డిసిహెచ్ఎస్ డా. వెంకటేశ్వర్లు, డిఎం అండ్ హెచ్ఓ డా. రాములు నాయక్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డా. సైదులు, హెచ్ఓడి లు, వైద్యాధికారులు, ఆశాలు, మృతుల అటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కదిలిన గులాబీ దండు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన నిర్వహిస్తున్న చలో నల్గొండ సభకు సంఘీభావంగా సత్తుపల్లి మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకట వీరయ్య ఆద్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులతో కార్లు, బస్సులలో మంగళవారం కదిలారు. స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ నుండి ప్రారంభమైన ర్యాలీని సండ్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా జల ఉద్యమంలో పాల్గొంటున్న రైతాంగానికి సండ్ర వెంకట వీరయ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎం.పి.పి దొడ్డా హైమావతి శంకర్ రావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మట్టా ప్రసాద్, యాగంటి శ్రీను, వల్లభనేని పవన్, కాల్నేని వెంకటేశ్వరరావు, మందలపు ప్రభాకర్, మోరంపూడి ప్రభాకర్, బొడ్డు శివ, మరికంటి శ్రీను, వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వినుకొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గురువుని పరామర్శించిన ఎంపీ నందిగాం సురేష్



ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయులు కోనా సుబ్బారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా విజయవాడ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న గురువును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా ఎంపీ నందిగామ సురేష్ మంగళవారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి ఆరోగ్యం గురించి డాక్టర్లను వివరాలడికి తెలుసుకొని మంచి వైద్యం అందించాలని కోరారు. త్వరగా కోలుకోవాలని అన్నారు. పరామర్శించిన వారిలో నందిగాం వెంకట్ వారి మిత్రబృందం పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు...

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...మండలంలోని గట్టుసింగారం సమీపంలోని ఎస్సారెస్పీ కాలవ కట్టపై అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 125 క్వింటాల రేషన్ బియ్యాన్ని సూర్యాపేట పోలీసులు పట్టుకున్నారు .గతంలో సూర్యాపేటలో పట్టుబడిన వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు గట్టసింగారం సమీపం లో తనిఖీలు నిర్వహించగా డంపు చేసిన బియ్యం బస్తాలు కనిపించాయి బియ్యాన్ని తరలిస్తున్న వాహనం కూడా పట్టుబడింది . పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది..



# రోడ్డు భద్రత వారోత్సవాలు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్** పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నందు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో బాగంగా జిల్లా కలెక్టర్ ఆర్టీవో ఆదేశాల మేరకు సత్తుపల్లి మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల అవగాహన సదస్సును ఆయన ఏర్పాటు చేశారు. అందులో భాగంగా కళాకారులచే ప్రమాదాల గురించి పాటల ద్వారా ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో వారు వినిపించారు. అనంతరం వెంకట పుల్లయ్య మీడియాతో మాట్లాడుతూ అతివేగం నిల్వత్తర ప్రాణాన్ని తీస్తుందని తొందరపడితే బ్రతికే శూన్యమని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. రోడ్డు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబాలు నడిరోడ్డున పడతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి తల్లిదండ్రి పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని 18 సంవత్సరాలు నిండిన వారికి డ్రైవింగ్ చేయాలని వారు తల్లిదండ్రులకు సూచించారు. టూ వీలర్లు మీద ప్రయాణించేటప్పుడు తలకి కవచం లాగా హెల్మెట్ ధరించుకొని నిదానంగా టు వీలర్ మీద వెళ్లాలని ఆయన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సూచించారు. చదువుకునే పిల్లల్ని మంచి గుణపాటలు నేర్పాలని వారి భవిష్యత్తు కోసం మంచి మంచి పునాదులు వేయాలని తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇవ్వొద్దని ఆయన ప్రత్యేకంగా వారికి సూచించారు. అనంతరం స్థానిక ఎస్సై షాకీర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు వల్ల తల్లిదండ్రులు పిల్లలకు చాలా సూచనలను సలహాలు ఇవ్వాలని ఎవరికి 2 వీలర్ బైక్లు ఇవ్వొద్దని ఒకవేళ రోడ్డు ప్రమాదం జరిగితే వారు పూర్తిగా బలవుతారని వారి కుటుంబాలు రోడ్డున పడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య , స్థానిక ఎస్సై షేక్ షాకీర్, కళాకారులు , ప్రజలు విరివిగా పాల్గొన్నారు.

## పీజీటీ ఫలితాల్లో రాష్ట్ర 9వ ర్యాంకు సాదించిన సాయిరాం



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):** అన్ని సౌకర్యాలు ఉన్నా చదువుల్లో రాణించడం లేదని ఉద్యోగాలు సాదించలేక పోయారని ఎక్కువ మంది తల్లిదండ్రులు తమ పిల్లల గురించి బెంగపడుతున్న రోజులివి. కాని పేదరికంలో కష్టాలను చవిచూస్తూనే, కృషి పట్టుదలతో లక్ష్యాన్ని చేదించాడు. అనుకున్నది సాధించాడు. రాష్ట్రస్థాయిలో 9వ ర్యాంకు సాదించి పోస్టు గ్రాడ్యుయేషన్ టీచర్ గా ఎంపికై అందరికి ఆదర్శంగా నిలిచాడు. బోనకల్ మండలం గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన తమ్మారపు సాయిరాం పీజీటీ గురుకుల పరీక్షా ఫలితాల్లో బయాలజికల్ సబ్జక్టులో అత్యుత్తమ ప్రతిభ చాటాడు. గ్రామానికి చెందిన తమ్మారపు కోటయ్య, అనసూయ దంపతుల కుమారుడు సాయిరాం . తల్లిదం డ్రులు ఇద్దరు కూలీలు కావడంతో ఇంటి పోషణతో పాటు ఒకవైపు పేదరికం భరిస్తూనే పీజీ విద్యను పూర్తి చేశాడు. ఎలాగైనా ఉద్యోగం సాదించాలన్న లక్ష్యంతో కష్టపడి చదివి మొదటి ప్రయత్నంలోనే అత్యుత్తమ ర్యాంకుతో ఉద్యోగం సాదించాడు. పేదరికాన్ని అదిగమించి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాదించిన సాయిరాంను గ్రామ ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## మట్టిలో మాణిక్యం తుమ్మా శేఖర్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని మండల గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన శేఖర్, అమ్మానాన్న వ్యవసాయ కూలీలు. తల్లిదండ్రుల కష్టాన్ని చూసి, కష్ట పడి చదివి గురుకుల పాఠశాలలో పిజిటి ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయనిగా ఉద్యోగం సంపాదించి, పలువురికి ఆదర్శంగా నిలిచాడు. తుమ్మ వెంకటేశ్వర్లు, మంగమ్మ దంపతుల రెండవ కుమారుడు అయిన శేఖర్ తన విద్యాభ్యాసం 5వ తరగతి వరకు ఎంపిపిస్ మండ్రాజుపల్లి లో, 6నుండి 10 వరకు జడ్పీఎస్ఎస్ బొదుల బండ, ఇంటర్ జివిఆర్ జూనియర్ కాలేజీ కూసుమంచి, డిగ్రీ ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కాలేజీ ఖమ్మం లో, బీఈడీ యూనివర్సల్ కాలేజ్ కోదాడలో, పీజీ ఈ వి రెడ్డి కాలేజిలో పూర్తి చేశారు. తన విద్యాభ్యాసం మొత్తం దాదాపు ప్రభుత్వ విద్యాలయాలలో చదివారు. ప్రస్తుతం ప్రైవేట్ కళాశాలలో అధ్యాపకుడిగా చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలకి ప్రిపేర్ అయ్యారు. తన ఉద్యోగం పొందటానికి సహకరించిన తల్లిదండ్రులకి, అన్నవదినలకి, బంధుమిత్రులకు, ఉపాధ్యాయులకి రుణపడి ఉంటానని అన్నారు. తమ గ్రామానికి చెందిన శేఖర్ కి ఉద్యోగం రావడంతో గ్రామం ప్రజలు, పెద్దలు, నాయకులు శుభాకాంక్షలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు.

# పెనుబల్లి మండల ఎంపీడీఓ గా అన్నపూర్ణ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి ఎంపీడీవో డి. శ్రీనివాస్ బదిలీ అయ్యారు. పార్లమెంట్ ఎన్నికల బదిలీల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు.

పెనుబల్లి మండల పరిషత్ నూతన అధికారిగా డి. అన్నపూర్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అన్నపురెడ్డి మండల ఎంపిడిఓ విధులు నిర్వహించిన అన్నపూర్ణను పెనుబల్లి మండలానికి బదిలీ చేశారు. బాధ్యతలు చేపట్టిన నూతన ఎంపీడీవో అన్నపూర్ణకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు చేయూతనందించిన భాగం సేవా పౌండేషన్



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): భాగం సేవ ఫౌండేషన్ తమ సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోంది. సేవా ఫౌండేషన్ నిర్వాహకులు బోన కల్ మండలం గోవిందాపురం- ఎ నివాసి యువ ఎన్ఆర్ఐ భాగం రాకేష్ చింతకాని మండల పరిధిలోని చిన్న మండవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అల్పాహారం నిమిత్తం సేవ ఫౌండేషన్ తరపున మంగళవారం ఆర్థిక వితరణ గావించారు. ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ సభ్యులు భాగం. రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఫౌండేషన్ తరపున సహాయ, సహకారం అందిస్తామన్నారు. భాగం సేవ ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న నిర్వాహకులు భాగం రాకేష్ ను గ్రామ ప్రజలు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగం పాపారావు, భాగం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ధర్మరాజు, ఖాన్, సైదులు గ్రామస్తులు పర్సగాని వెంకట రాములు , రమేష్ ఆత్మకూరు రవికుమార్, పూర్వ విద్యార్థుల రాంబాబు, సతీష్ ,జానీ తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి మండల సాంఘిక శాస్త్ర ఫోరం ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించిన క్విజ్ పోటీలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్దులు సత్తా చాటారు. రేజర్ల జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్ది ప్రదమ స్థానం కైవసం చేసుకోగా ,సదాశివునిపాలెం జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్ది ద్వితీయ స్థానం, అయ్యగారిపేట జి.హెచ్.ఎస్ విద్యార్ది తృతీయ స్థానం సాధించారు. విజయం సాధించిన విద్యార్దులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం అభినందించింది.



# సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఉద్యోగాలకు 13 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు ఎంపిక




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్ ):** యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం వి.టి.యస్. కంపెనీ వారు నిర్వహించిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఉద్యోగ ప్రాంగణ నియామకాలలో 13 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ నియామకాలలో 185 మంది విద్యార్థులు హాజరు కాగా మొదట జరిగిన వ్రాత పరీక్షలో 71 మంది తదుపరి టెక్నికల్ ఇంటర్వ్యూకు అర్హత సాధించారని, ఫైనల్ ఇంటర్వ్యూలో 13 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరిలో 6 గురు విద్యార్థులకు 8.5 లక్షలు, 7 గురు విద్యార్థులకు 6.5 లక్షల వేతనం లభిస్తుందని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి మాట్లాడుతూ సాంకేతిక రంగంలో సమాజంలో



చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను సంసిద్ధులుగా తయారు చేసేందుకు తాము పూర్తి శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటిల్ జన్స్ వంటి కోర్సులను ప్రభుత్వ అనుమతులతో కళాశాలలో ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆయా అంశాలలో శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు.

కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం నిరాశజనకంగా ఉన్న సాఫ్ట్వేర్ రంగంలో 13 మంది విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు పొందటమే కాకుండా. అత్యధిక ప్యాకేజీ 8.5 లక్షల రూపాయలు పొందటం కళాశాలకు గర్వకారణమని తెలిపి, ఎంపికైన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డాఎం ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డాఎం జె. రవీంద్రబాబు, డా యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్, జి. రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.జే.సి. విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహనా సదస్సు

**భాషపై పట్టు సాధిస్తే ఏదైనా సాధ్యమే**

**తమిళనాడు ఐ.సి.టి. అకాడమీ ట్రైనర్ బోధి సత్వ**



**ఖమ్మం సూర్య బ్యూరో..** ఖమ్మం ఆర్.జే.సి డిగ్రీ కళాశాల విద్యార్థులకు మంగళవారం తమిళనాడు ఐ.సి.టి. కంపెనీ ఆధ్వర్యంలో కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్.ఆర్. బోధి సత్వ హాజరై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం పుస్తక పఠనం వల్ల భాష మీద పట్టు సాధిస్తే ఇంటర్వ్యూలలో విజయం సాధించటం కష్టతరం కానేకాదన్నారు. తాము ఎంచుకున్న రంగంలో విజయం సాధించేందుకు విద్యార్థులు తాము స్పష్టం చేయదలచుకున్న అంశాన్ని సూటిగా చెప్పాలని చూచించారు. అధ్యాపకులు బోధించిన అంశాలతో పాటు సమాజంలో మంచి స్నేహితులను ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. నిరంతర సాధన ద్వారా విజయం సాధించవచ్చునని సూచించారు. అలాగే ప్రతి నిత్యంల జరిగే కొత్త విషయాలను తెలుసుకొంటూ వాటిని ఆచరణలో ఉంచాలని వివరించారు. దీనితో పాటు లక్ష్యాంతో ముందుకు సాగితే విజయం తప్పక సిద్ధిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, ప్రిన్సిపల్ ఎ. లింగయ్య, ఇంచార్జి వెంకటరెడ్డి, అధ్యాపకులు సునంద, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలతో సురక్షిత ప్రయాణం




రోడ్డు భద్రత మాసోత్సవాలలో ఎంఈఓ విజయలక్ష్మి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించి రోడ్డుపై వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలను నివారించి తమ ప్రాణాలను ఎదుటివారి ప్రాణాలను కాపాడిన వారమవుతామని ఎంవిఓ విజయలక్ష్మి సూచించారు. పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో చెక్పోస్ట్ వద్ద రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా కళాకారులచే నృత్య నాటికలు, ఆటపాటల ద్వారా స్థానిక ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తూ అలరించారు. ఎంవిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వాహనదారులు లైసెన్సు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించి వాహనాల నడపాలని మైనర్లు వాహనం నడపడం నేరమని తెలియజేశారు. రోడ్డు భద్రత నియమాల పాటించె ప్రయాణం సురక్షిత ప్రయాణమని డ్రైవర్లతో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అటెండర్ సీతారాములు, ఆర్టీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివి పాలెం పిఏసీఎస్ అధ్యక్షులు కూరాకుల స్టే పిటిషన్ డిస్మిస్.

**ఖమ్మం సూర్య ప్రతినిధి..**



రఘునాథ పాలెం మండలం వేపకుంట్ల వెంకటాయ పాలెం పిఏసీఎస్(ప్రాథమిక సహకార కోపారేటివ్ సొసైటీ) అధ్యక్ష పదవికి అవిశ్వాస తీర్మానం ఎదుర్కొంటూ కోర్టు కు వెళ్లిన కూరాకుల నాగభూషణం స్టే పిటిషన్ ను కోర్ట్ కొట్టివేసింది.జనవరి 12న సొసైటీ కి చెందిన పాలకవర్గ డైరెక్టర్లు,అధ్యక్షులు కూరాకుల సొసైటీ సేవలో అందుబాటులో ఉండటం లేదని అవిశ్వాసం ప్రకటిస్తూ డిసిఓ విజయకుమారికి వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం స్వీకరించిన డిసిఓ వివి పాలెం సొసైటీకి చెందిన 13 మంది డైరెక్టర్లకు నోటీసులు అందజేశారు.జనవరి 23న ఎలక్షన్ ఎలక్షన్ నిర్వహించారు.30న అవిశ్వాసం పై విచారణ జరిపి డిసిఓ ఎన్నిక ప్రకటించాల్సి ఉంది.అవిశ్వాస ఎన్నిక రిజల్ట్ వెలువరించొద్దని నిలుపుదల చేయాలని అధ్యక్షులు కూరాకుల కోర్ట్ ను ఆశ్రయించారు.అవిశ్వాస బలం ఎక్కువగా ఉండటంతో కూరాకుల స్టే పిటిషన్ ను కోర్ట్ డిస్మిస్ చేసింది.దింతో పిఏసీఎస్ అధ్యక్ష పదవితో పాటుగా,డీసీసీబీ ఛైర్మెన్ పదవిని కూడా కూరాకుల ఆటోమేటిక్ గా కోల్పోనున్నారు. పలువురు ఆశావహులు డీసీసీబీ అధ్యక్షపదవి రేసులో ఉన్నారు.

## బోనకల్ ఎస్ఐ గా మధు బాబు

**ఎంపీడీవోగా ఎల్ రాజు**



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ): బోనకల్ ఎస్ఐగా పని చేస్తున్న బొల్లెద్దు సాయి కుమార్ బదిలీ అయ్యారు. మహబూబాబాద్ జిల్లాలో పని చేస్తున్న మధుబాబు బదిలీ పై బోనకల్ ఎస్ఐగా బాధ్యతలను స్వీకరించనున్నారు. అదేవిదంగా బోనకల్ ఎంపీడీవోగా ఎల్. రాజు మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు ఎంపీడీవోగా పని చేసిన బయ్యారపు అశోక్ భద్రాద్రి జిల్లాకు బదిలీ అయ్యారు.

## కామేపల్లి ఎంపీడీవో గా జి రవీందర్.



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్. ఎన్నికల సాధారణ బదిలీలో భాగంగా మహబూబాబాద్ జిల్లా గార్ల ఎంపీడీవో గా పని చేసిన జి రవీందర్ ను కామేపల్లి ఎంపీడీవో గా నియమించారు. ఇక్కడ పనిచేసిన విజయ భాస్కర్ రెడ్డిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ చేశారు.

## జెఇఇ మెయిన్స్ రిజల్ట్స్ లో 280 మార్కులతో న్యూ విజన్ విజయకేతనం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్ ):**



జెఇఇ మెయిన్స్ రిజల్ట్స్ లో 280 మార్కులతో న్యూ విజన్ విజయకేతనం.జెఇఇ మెయిన్స్ ఫస్ట్ విడత రిజల్ట్స్ లో కొప్పుల వర్షిత్ 280(99.98) మార్కులతో న్యూ విజన్ కాలేజ్ విజయకేతనం ఎగురవేసింది న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్.జి.కె.ప్రసాద్ తెలిపారు.జిల్లా నుంచి 99 శాతంతో 20 మంది స్టూడెంట్స్,మ్యాథ్స్,ఫిజిక్స్ సబ్జెక్టు లలో వందకు 100 శాతం మార్కులు న్యూవిజన్ కాలేజ్ సాధించిందన్నారు.రాబోయే ఏప్రిల్,మే నెలలో జెఇఇ మెయిన్స్, అడ్వాన్స్,నీట్ ఎగ్జామ్ లో తమ కాలేజ్ స్టూడెంట్స్ జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తారని ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా బెటర్ రిజల్ట్స్ సాధించిన స్టూడెంట్స్ ను న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్.జి.కె.ప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ సి.హెచ్.కార్తీక్,డైరెక్టర్ సి.హెచ్.గోపిచంద్,కాలేజ్ ప్రిన్సిపల్ బ్రహ్మాచారి,శ్రీనివాసరావు, రమేష్,లెక్చరర్లు అభినందించారు.

## కిడ్నాప్ వదంతులు నమ్మొద్దు: ఎస్సై

ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: పిల్లల్ని ఎత్తుకెళుతున్నారనే వదంతులను ప్రజలు నమ్మొద్దని ఎస్ఐ బాదావత్ రవి కోరారు. సోషల్ మీడియాలో కిడ్నాప్ ప్రచారాలు జరుగుతున్నాయని, ఇవన్నీ తప్పుడు వార్తలని, వీటిని నమ్మవద్దని అన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమాన స్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు. ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**



ఖమ్మం,(సూర్య బ్యూరో): ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, తహశీల్దార్లతో ఎమ్మెల్సీ ఓటరు నమోదు, రెవిన్యూ సంబంధ అంశాలపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తులు బిఎల్ఓ, ఏఇఆర్ఓ ల లాగిన్ నుండి వెంటనే పరిష్కరించాలన్నారు. మండలాల్లో స్లాట్ పెండింగులో లేకుండా చూడాలన్నారు. బల్క్ సమస్యలు, డొంక రహదారులు, పెండింగ్ కోర్ట్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ, రెవిన్యూ సమస్యల పరిష్కారం త్వరితగతిన చేపట్టాలన్నారు. ఇకెవైసి ప్రక్రియ వంద శాతం పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు.

# జాతర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

**-పలు శాఖల అధికారులతో సన్నాహక సమావేశం**

**-తహశీల్దార్ డి జగదీశ్వర్ ప్రసాద్**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మహాశివరాత్రి పురస్కరించుకొని నిర్వహించే జాతర ఏర్పాట్లను పలు శాఖల అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని తహశీల్దార్ డి జగదీశ్వర్ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ శివరాత్రి జాతర ఏర్పాట్ల గురించి పలు శాఖల అధికారులతో తహశీల్దార్ సన్నాహక సమావేశం శివాలయంలో సోమవారం నిర్వహించారు. కొన్ని శాఖల అధికారులు గైర్హాజర్హా అవడంతో మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 7, 8, 9 నిర్వహించే, శివరాత్రి జాతరలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జాతర ఏర్పాట్ల గురించి ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని కోరారు. జాతరలో అగ్ని ప్రమాదాల నివారణ కొరకు అగ్నిమాపక యంత్రాలతో సిద్ధంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పకడ్బందీగా బందోబస్తు నిర్వహించాలని, రోడ్డు భద్రత అధికారులు రోడ్లను బాగు చేయాలని, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో జాతరకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్యం, మంచినీరు పంచాయతీరాజ్ శాఖ, విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ, వైద్య శిబిరాలను వైద్యశాఖ ఏర్పాటు చేయాలని కోరారు. సంబంధిత శాఖ అధికారులు పూర్తి స్థాయి ఏర్పాటుతో జాతర విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, పలు శాఖల అధికారులు, దేవాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16న బందును జయప్రదం చేయండి

**-గోడపత్రిక ఆవిష్కరించిన నరాటి.**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 16న తలపెట్టిన బందును జయప్రదం చేసి కార్మిక వర్గాల శక్తి సామర్థ్యాలను కేంద్ర ప్రభుత్వానికి చాటి చెప్పాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తగూడెంలోని శేషగిరి భవన్ లో ఏర్పాటుచేసిన అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశంలో నరాటి ప్రసాద్ మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత కార్మికులపై ఉక్కు పాదం మోపిన మోడీ ప్రభుత్వంను గద్దె దింపాలన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో పాల్గొన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికులపై అనేక రకాల కేసులను మోపిందన్నారు. నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల ఆర్థిక వ్యవస్థపై భారం మోపిందని చెప్పారు. లౌకిక వాదం గల భారతదేశంలో కుల ,మత మధ్య విధ్వంశాలు సృష్టిస్తుందన్నారు. ఈ నిరంకుశ పాలనకు ఇకనైనా చరమగీతం పాడాలని ఆయన కోరారు. ఇప్పటికే దేశ రాజధాని లో రోడ్ల దిగ్బంధన లాంటి చర్యలతో కార్మికుల ఉద్యమాలను అణగదొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని కార్మిక వర్గానికి ద్రోహం చేసే ఈ ప్రభుత్వాన్ని ఇప్పి కొట్టాలన్నారు. ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని కోరారు. దళిత గిరిజన మైనారిటీ మహిళలపై దాడులను ప్రజలందరికీ గృహవసతి కల్పిస్తూ ప్రభుత్వ స్థలాల్లో ఇంటి నిర్మాణం చేపట్టిన వారికి పట్టాలివ్వాలని కోరారు. శాస్త్రీయంగా నిర్ణయించిన కనీసం మద్దతు ధరలకంటే తక్కువకు అమ్మడం వల్ల ప్రతి సంవత్సరం రైతులకు నాలుగు లక్షల కోట్లు నష్టం వస్తుందని చెప్పారు. అనంతరం ఈ కార్యక్రమంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏటిసి జిల్లా కార్యదర్శి గిద్దాడ నగేష్, కంచర్ల జమలయ, వంగా వెంకట,వీరన్న సతీష్, భూక్యా శ్రీనివాస్ ,రత్నకుమారి, మల్లికార్జునరావు, వీరాస్వామి, విశ్వనాథం, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

**-ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి.**




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి సంఘటిత అసంఘటిత కార్మికులకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ రైస్ మిల్ కార్మికుల కమిటీ సమావేశం ఇల్లందులోని చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో మంగళవారం బోళ్ల సీతారాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ ఎందరో ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలని బిజెపి మోడీ ప్రభుత్వం రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, పనిగంటలను పెంచివేసిందని ఆయన విమర్శించారు. మోడీ దేశానికి ప్రధాని అయితే పేద వారందరికీ న్యాయం జరుగుతుందని ఆశతో ఓట్లు వేసిన ప్రజలందరినీ మోసం చేశాడని అన్నారు.కార్మికులకు కనీస వేతనాల చట్టబద్ధహక్కులు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలోనే కార్మిక సంఘాలు విప్లవ సంఘాలు మోడీ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న దేశవ్యాప్త సమ్మె కు పిలుపునిచ్చాయని ఈ పిలుపులో హమాలీ కార్మికు లందరూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలోనాయకులు రేస్ బోస్,పాయం వెంకన్న, సంపత్, సందీప్, నరేష్, వెంకన్న, సత్తయ్య, ఏలంధర్, చంద్రమౌళి, ఉపేందర్, సతీష్, రమేష్ పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) – మండలం మల్లెల మడుగు గ్రామంకి చెందిన పాదాల సత్యనారాయణ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యం తో మరణించాడు.వారి కుటుంబం నిరుపేద కుటుంబం కావునా దశ దిన ఖర్చుల నిమిత్తం అశ్వాపురం మండల మున్నూరు కాపు కమిటీ తరుపున రూ 7116 లు ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబానికి అన్నీ రకాలుగా అండ దండలు గా ఉంటామని బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల మున్నూరు కాపు అద్యక్షులు కమటం వెంకటేశ్వరరావు, సుంకరి సురేందర్, అవుల రవి, కమటం సురేష్, రాగం మల్లయ్య, పర్వత నేని నరేష్, బచ్చు వెంకట రమణ, తులసి వెంకట రమణ, మనాది వెంకన్న, సైదులు, కమటం సైదులు, కమటం రాజేష్, లకుమల్ల రమేష్,జెట్టి సాంబయ్య, చెంచల రాము పాల్గొన్నారు.



## టోకెన్ సమ్మెలో ఉద్యోగులు పాల్గొనవద్దు



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – టోకెన్ సమ్మెలో ఉద్యోగులు పాల్గొనవద్దని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ అన్నారు. మంగళవారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిఎం మాట్లాడుతూ ఈ నెల 16వ తేదిన తలపెట్టిన దేశవ్యాప్త టోకెన్ సమ్మెలో ఏఒక్క ఉద్యోగి పాల్గొనవద్దని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధి విధానాలకు వ్యతిరేకంగా ఈ టోకెన్ సమ్మె నిర్వహించబడుతుందన్నారు. సింగరేణి సంస్థకు ఎటువంటి సంబంధం లేదని, జాతీయ స్థాయికి సంబంధించిన విధి విధనాలపై సింగరేణి సంస్థ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఈ కీలక సమయంలో సమ్మె పిలుపుతో బొగ్గు ఉత్పత్తి, రవాణా, లక్ష్యాలపై ప్రభావం పడుతుందన్నారు. కార్మిక సంఘాలు , ఉద్యోగులు ఈ సమ్మెకు దూరంగా ఉండాలని, సంస్థ నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి సహకరించాలని కోరారు.

## దిండిగల ఆధ్వర్యంలో బయలుదేరిన చలో నల్గొండ కెసిఆర్ సభకు.



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – టిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫౌండర్, మాజీఉమ్మడి జిల్లా అధ్యక్షులు దిండిగల రాజేందర్ ఆధ్వర్యంలో ఇల్లందు నుండి మంగళవారం కెసిఆర్ తలపెట్టిన నల్గొండ సభకు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బయలుదేరారు. ఈ సందర్భంగా దిండిగల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ నదీ జలాల పైన కేంద్రం పెత్తనానికి దాసోహమన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ అధిపతి కేసీఆర్ మంగళవారం నల్లగొండలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు బయలుదేరి వెళ్ళుట్లు ఆయన తెలిపారు. దిండిగాల రాజేందర్ కార్యాలయం నుంచి ఛలో నల్గొండ" బహిరంగ సభకు బయలుదేరిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులలో ఎస్ రంగనాథ్, మంతపూరి రాజ్ గౌడ్, చాగర్ల సంతోష్, ఎర్రబల్లి కృష్ణయ్య, పివి కృష్ణారావు, అబ్దుల్ నబి, గిన్నారపు రాజేష్ నీలం రాజశేఖర్, సామల రవితేజ, గంగెల్లి రామారావు, చాంద్ పాషా, సర్దార్ మునిగంటి శివ, ఈర్ల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## రామాలయం ఈఓ బదిలీ అర్ధరహితం

**-టిడిపి నేత అజీమ్...**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవోగా సంవత్సర కాలం పాటు పనిచేసిన ఈవో యల్ రమాదేవి పనితీరు భేష్ గా ఉందని తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎస్ కె అజీమ్ పేర్కొన్నారు. ఈవో ఎల్ రమాదేవి చేసిన సేవలను ఆయన కొనియాడారు.అలనా పాలన కరువైన రామాలయం కు, పెద్దదిక్కుగా వ్యవహరించి ఆలయ పరిపాలనను తీర్చిదిద్దిన ఘనత ఈఓ ఎల్ రమాదేవి కే దక్కిందన్నారు.ఎన్నో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చి ఆలయ అభివృద్ధికి ఈవో రమాదేవి చేసిన సేవలు మరువలేనియని అన్నారు. ఇప్పుడిప్పుడే ఆలయ అభివృద్ధి సాధ్యమవుతున్నదే పద్యంలో ఈవో రమాదేవిని కొందరి పైరవీల వలన ప్రభుత్వం బదిలీ చేయడం సరైనది కాదని, భద్రాచలం దేవస్థానం ఈవోగానే తిరిగి కొనసాగించాలని ఆయన కోరారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ దేవస్థానం పాలకమండలి కమిటీ నియమించకపోయినా , ఓ మహిళ అధికారి గా , ధైర్యంగా ముందుకు సాగి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ప్రక్షాళనకు నడుంబిగించిన గొప్ప ఈవో రమాదేవి అన్నారు. భద్రాచలం రామాలయం అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేసే అధికారిని ప్రోత్సహించాలని, మరికొంత కాలం పాటు ఈవో రమాదేవిని కొనసాగిస్తే ఆలయ అభివృద్ధి బాట పడుతుందని, ఆ నమ్మకం ఉందని రామభక్తులు కోరుతున్నారని తెలిపారు. ఆలయాన్ని భ్రష్ట పట్టిస్తున్న కొంతమంది ఉద్యోగులను, పక్కన పెట్టడమే కాకుండా అవినీతి ఉద్యోగుల ఆగడాలను చెండాడి భద్రాద్రి రాముని ప్రతిష్టతకు వన్నెతెచ్చిన ఈవో రమాదేవి అని ఆయన పేర్కొన్నారు. తక్షణమే ఈవో రమాదేవి బదిలీని రద్దుచేసి భద్రాచలం దేవస్థానం ఈవో గానే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఈనెల 16న జరిగే దేశవ్యాప్త బందును జయప్రదం చేయండి

**-ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్**




అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) - ఈనెల 16న జరిగే దేశవ్యాప్త బందును జయప్రదం చేయాలని ఏఐటీయూసీ అశ్వాపురం మండలం అధ్యక్షులు రాయపూడి రాజేష్ పిలుపునిచ్చారు. మంగళవారం అశ్వాపురం సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు, రాయపూడి రాజేష్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వం విధానాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే బందును విజయవంతం చేయాలని, కేంద్రంలో అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిందని ఆయన రైతన్నలకు, కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. 44 కార్మిక చట్టాలను కుధిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చింది కనీసం వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికి తిరిగి 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెచ్చిందని, పోరాడు సాధించుకున్న కార్మిక చట్టాలును సైతం రద్దు చేస్తున్న ఈ స్థితిలో కార్మిక వర్గం ఐక్యంగా సమ్మెను కొనసాగించాల్సిన అవసరం ఉందని,ఉపాధి హామీ పథకాన్ని విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తుందని, భారత రాజ్యాంగాన్ని సైతం మోడీ ప్రభుత్వం అమలు పరచకుండా మనువాదాన్ని ప్రజలపై రుద్దుతూ దేశ ప్రజలను విడదీస్తున్నదని ఈ స్థితిలో భారతదేశ ప్రజలంతా ఐక్యంగా ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో పాల్గొని ఈ మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు, చిలకని శ్రీనివాస్, కొండా కృష్ణ, అక్కనపల్లి నాగేంద్రబాబు, ముద్దుశెట్టి నరసింహారావు, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం దేవస్థానం ఈఓ ఎల్ రమాదేవి బదిలి నిలిపివేయాలి



**-రామ భక్తుల డిమాండ్**

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎల్ రమాదేవి బదిలీ ఉత్తర్వులు ప్రభుత్వము తక్షణమే నిలుపుదల చేయాలని, ప్రభుత్వం భద్రాచలం దేవస్థానం కు స్పెషల్ జీవో తీసుకోవచ్చి భద్రాచలం దేవస్థానం ఎల్ రమాదేవి ఈవోగా కొనసాగించాలని భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నందు వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, రామ భక్తుల ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ చేత పట్టి నిరసన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం ఈవో రమాదేవి బదిలీ ప్రక్రియను రద్దు చేయాలని, కొందరు కావాలని బదిలీ కొరకు పైరవీలు చేయడం వలనే ప్రభుత్వము బదిలీ ఉత్తర్వుల జారీ చేసిందని, భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం అభివృద్ధి జరగాలంటే ఈ ఓ ఎల్ రమాదేవిని భద్రాచలం దేవస్థానం ఈవో గానే ప్రభుత్వము కొనసాగించాలని వారు నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ, సిపిఎం పార్టీ ,ప్రజా సంఘ సేవకులు, ఆకోజు సునీల్, వెంకట్ రెడ్డి ,మాధవరెడ్డి పలువురు వక్తలు మాట్లాడారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎల్ రమాదేవి భద్రాచలం దేవస్థానం ఆదాయ మార్గాలు పెంచడం కొరకు విశేష కృషి చేశారని రామ భక్తులకు యాత్రికులకు సకల సౌకర్యాలు కల్పించడంలో ఈవో రమాదేవి చేసిన సేవలను వారు కొనియాడారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ పార్టీ భద్రాచలం దేవస్థానానికి పాలక మండలి కమిటీ నీ నియమించకపోవడంతో దేవస్థానంలో జరిగిన అనేక మైన అవకతవకలను వెలికి తీసి రామ భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి దేవస్థానానికి ఆదాయం వచ్చే సమర్ధవంతమైన పాలన అందించగలిగిన సిన్సియర్ ఆఫీసర్ ఎల్ రమాదేవిని కొందరు పైరవీలు చేయడం వలన బదిలీ చేయడ%శీ% దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈవో బదిలీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వాస్తవ్యులు ఆకోజు సునీల్ కుమార్. భీమవరపు వెంకటరెడ్డి, రామోజు రాముడు, గాదె మాధవరెడ్డి. కోలా రాజు, మరెడ్డి శివాజీ, ఏడుకొండలు, బాబీ,లోకేష్, శివ, దానియేలు ప్రదీప్, రాంరెడ్డి, శివప్రసాద్, గురవయ్య, విశ్వనాధ్, అనిల్, తిరుమల రావు, ముద్దా పిచ్చయ్య రావు, దాసరి శేఖర్, తదితరులు ఉన్నారు.

# ఈ నెల16 న జరగబోయే సార్వత్రిక గ్రామీణ బందును జయప్రదం చేయండి

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం పట్టణంలో హమాలీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. మంగళవారం జరిగిన హమాలీల జనరల్ బాడీ సమావేశమునకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బాల నర్సారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మికుల, హక్కులను కాల రాస్తువుడ్ ప్రభుత్వ పరిశ్రమలన్నీ ప్రైవేటీకరిస్తున్నందుకు హామాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయలేదని అనేకమంది కార్మికులు పనులు లేక పస్తులు ఉంటున్నారని వారికి ఎటువంటి ఉపాధి దొరికే పరిస్థితులు కనబడటం లేదని బిజెపి అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల కాలంలో కార్పొరేట్ల ఆస్తులు విపరీతంగా పెరుగుతున్నాయని దానికి సమానంగా పేదల కష్టాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని కనీస వేతనాలు అమలు చేయడంలో బీజేపీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మరలా ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం గానీ గెలిస్తే ప్రజల మధ్య వ్యత్యాసాలు ఏర్పడతాయని కావున రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి దించాలి అంటే ఈ నెల 16 తేదీ జరుగుతున్న దేశ వ్యాప్త సార్వత్రిక గ్రామీణ బంధును జయప్రదం చేయాలని దానికి భద్రాచల పట్టణంలోని ప్రజలందరూ వ్యాపారులు ,రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, అందరూ సహకరించాలని ఆ రోజు జరిగే గ్రామీణ బంద్ ని జయప్రదం చేయాలని నిరసనగా జరిగే ర్యాలీని కూడా జయప్రదం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు సాయి, శ్రీను ,సత్యం, నాగయ్య, వెంకట్రావు, నరసింహారావు, గోపి అనేకమంది హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# అడవి జంతువులను వేటాడటానికి ఎవరైనా విద్యుత్ తీగలను అమరిస్తే కఠిన చర్యలు

**- గుండాల సీఐ ఎల్ రవీందర్**



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) - గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ప్రజలు అడవి జంతువులను వేటాడటానికి ఎవరైనా వ్యక్తులు విద్యుత్తు తీగలను అమర్చినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎల్ రవీందర్ హెచ్చరించారు. మంగళవారం గుండాల పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం ఈ విషయంపై సర్పంచులతోనూ అధికారులతోనూ సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.అడవి జంతువులను వేటాడే వేటగాళ్లుకరెంట్ తీగలను ఏర్పాటు చేయడం వలన పంట పొలాలకు పనులకు వెళ్లే రైతులు, జంతువులు షాక్ నకు గురయ్యి ప్రాణాలను కోల్పోవడం జరుగుతుంది. జిల్లాలో గతంలో ఇలాంటి ఘటనలు సంభవించి అమాయకులు ప్రాణాలను కోల్పోవడం జరిగిందని తెలియజేసారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ జంతువులను వేటాడటం కోసం కరెంటు తీగలను ఏర్పాటు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాలో కూంబింగ్ ఆపరేషన్లో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ఆఫీసర్ అడవిలో అక్రమంగా ఏర్పాటు చేసిన కరెంట్ తీగలకు తగిలి ప్రాణాలను కోల్పోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఎవరైనా వ్యక్తులు ఈ విధంగా అక్రమంగా కరెంటు తీగలను ఏర్పాటు చేసినట్లు తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

# డాక్టర్ అంబేద్కర్ రాసిన చట్టానికి భిన్నంగా ఎస్సీ వర్గీకరణ

**- కాలే పుల్లయ్య.**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి భిన్నంగా మాల మాదిగలను వర్గీకరణ పేరుతో విడదీయడం రాజ్యాంగ విరుద్ధమని మాల సంఘం డివిజన్ అధ్యక్షుడు కాలే పుల్లయ్య అన్నారు.మంగళవారం ఇల్లందులో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చిన్న రాష్ట్రాల ద్వారానే అభివృద్ధి సాధ్యపడుతుందని డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగంలో స్పష్టం చేసినట్లు తెలిపారు. అంతటి మహనీయులు రాసిన రాజ్యాంగాన్ని నేటి పాలకులు కొన్ని రాజకీయ పార్టీలు వారి వారి మనుగడల కోసం వర్గీకరణ పేరుతో మాల, మాదిగలను మభ్యపెడుతుందని ఆయన అన్నారు.గత ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేసినప్పటికీ అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు అనేకమార్లు సూచించినప్పటికీ మళ్లీ మళ్లీ అదే విధంగా కేంద్రాల్లో ఉన్న బిజెపి పార్టీ అనుసరిస్తుందని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ అది రాజ్యాంగ విరుద్ధం కాబట్టి సుప్రీంకోర్టు అనేకమార్లు అది రాజ్యాంగ విరుద్ధమని కొట్టి వేస్తు వస్తుందన్నారు. ఇకనైనా కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణ నిలుపుదల చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కాలే పుల్లయ్య, అబ్బూరి సునీల్, బి.ఎన్ గోపాల్, పండగ ప్రసాద్, బాబురావు గూడ, తోకల రవి, బాణాల శ్రీనివాస్, మేడిపల్లి బాబురావు, సంద ప్రవీణ్, వేమూరి సాల్మన్, బండి మధు, పాల్గొన్నారు.



# యస్. ఏ. పరీక్ష మూల్యాంకన తనిఖీ

కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్న్యూస్)- పట్టణపరిధిలో రామవరం సుభాస్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల యఫ్ఏ పరీక్షల తనిఖీ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా తనిఖీ బృందం అధికారి కల్యాణ్ శర్మ ఉపాధ్యాయులకు విద్యార్థులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.విద్యార్థుల జీవితాల్లో పదవ తరగతి అతి ముఖ్యమైన మెట్టు అని, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే కష్టపడి చదవాలి అన్నారు. మిగిలిన సమయాన్ని ప్రణాళిక బద్ధంగా, సబ్జెక్టు వైజ్గా, చదివి స్కూల్కు, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. తనిఖీ బృందంలో నగేష్,హఫీజున్ శంకర్, మాధవీలత తారాచంద్, వీరబాబు పాఠశాల కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ , ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఈనెల 16న జరుగు కార్మిక, కర్షక గ్రామీణ బంద్ ను జయప్రదం చేయండి.



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – ఈనెల 16 తారీకున గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం గుండాల మండలం శంబునిగుడేం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ గుండాల మండల కార్యదర్శి బచ్చల సారయ్య పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ రైతాంగ వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్మికులను,కర్షకులను అణచివేసి బడా పారిశ్రామిక వేత్తలకు దేశాన్ని అప్పగించడానికి చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈనెల 16న జరుగు బంద్ ను ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రైతాంగానికి పండించిన పంటకు గిట్టుబాటు మద్దతు ధర చట్టాన్ని చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు, కర్షకులతో పెట్టుకుంటే తెలంగాణలో కేసీఆర్ కు పట్టిన గతే కేంద్రంలో నరేంద్ర మోడీకి పడుతుందని హెచ్చరించారు. రానున్న ఎన్నికలలో మోడీ ప్రభుత్వానికి ప్రజలు, రైతులు, కార్మికులు,నిరుద్యోగులు, ఏకతాటిపై నడుం బిగించి మోడీని గందె దించాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్తీ మల్లయ్య, కోర్స బుచ్చయ్య, తప్పెట్ల రాములు, కుంజ రవీందర్, కల్తీ రమేష్, సర్వయ్య పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా జరుగు సమ్మెను జయప్రదం చేయండి

**– అఖిలపక్ష నేతలు**



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – గుండాల మండల కేంద్రంలో మంగళవారం అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం కొమరం శాంతయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న రైతాంగ కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక, కర్షక, రైతాంగానికి పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త బందుకు మండల పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు కోరం సీతారాములు, వాగబోయిన రమేష్, ఇల్లందుల నరసింహులు, ఈసం కృష్ణ, గొల్లపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ పథకం కు ఈ కేవైసీ చేయించుకోండి

**– ఏఈఓ లక్ష్మణరావు**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – రైతులకు పెట్టుబడి కింద కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన పథకం కింద సంవత్సరానికి రూ.6 వేలు అందిస్తోందని, ఈ సహాయం అందాలంటే ఈ కేవైసీ తప్పనిసరి అని ఏఈఓ లక్ష్మణరావు తెలియజేశారు. ఆయన పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో మాట్లాడారు. పీఎం కిసాన్ పథకానికి ఈ కేవైసీ చేసుకొని రైతులు ఈనెల 21వ తేదీ వరకు చేయించుకోవాలన్నారు .ఈకేవైసీ కొరకు బ్యాంక్ ఎకౌంట్, ఆధార్ కార్డు కు లింక్ అయిన అటువంటి ఫోన్ నెంబర్, జతపరిచి ఈ సేవ కేంద్రంలో ఈ కేవైసీ చేయించుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు వ్యవసాయ విస్తరణ అధికారులను కానీ, రైతు వేదికల వద్ద గాని రైతులకు సంప్రదించాలని కోరారు.

## వలసవాదులు ఐఎన్టీయు సిని అభాసుపాలు చేస్తున్నారు

**– కోర్ కమిటీ సభ్యులు జి.సత్యనారాయణ**



ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)– ఐఎన్టీయూసీలో లేనిపోని సమస్యలను సృష్టిస్తున్న కొంతమంది వలసవాదులు యూనియన్ ను అబాసు పాలు చేయాలని చూడడం అంత మంచిదికాదని యూనియన్ కోర్ కమిటీ సభ్యులు గోచికొండ సత్యనారాయణ అన్నారు. యూనియన్ నేత జనక్ ప్రసాద్ వేసిన కమిటీలన్ని జాతీయ అధ్యక్షులు జి. సంజీవరెడ్డి ఆధ్వర్యంలో వేసినవని, రాష్ట్ర కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి చర్చించి వేయడం జరిగిందన్నారు.ఈ నేపద్యంలో యూనియన్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కొందరిని యూనియన్ నుండి బహిష్కరణ చేయడం కూడా జరిగిందని అన్నారు. మైనారిటీ, బి సి,ఎస్ సి,ఎస్ టి, ఓ సి ల వారికి సమాన ప్రాతినిధ్యం ఇచ్చారని అన్నారు. కుటుంబ వ్యవహారాలలో వచ్చిన కలహాలమూలంగా కొందరు ఆత్మహత్య యత్నానికి పాల్పడి, ఆ నేరాన్ని యూనియన్ పై మోపుతున్నారని ఆయన విమర్శించారు. ఈ విషయంలో యూనియన్ క్రమశిక్షణ చైర్మన్ దృష్టి పెట్టాలనీ కోరారు.

# నేటి నుండి క్యాంపు రాజకీయాలు షురూ..

- ఒక వర్గం వైజాగ్, మరో వర్గం కొడైకెనాల్
- ఎవరి బలమేమిటో... త్వరలోనే తేటతెల్లం కానుంది
- అవిశ్వాసం నెగ్గలన్న 25 మంది కౌన్సిలర్లు ఓటు వేయాలి
- పార్టీ నిర్ణయమని ఒకరు,... పార్టీ నిర్ణయంతో మాకేంటి



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) – జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటిలో ఈ నెల 19వ తేదీన జరగనున్న ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో అవిశ్వాస తీర్మానానికి ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుత మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ 22 మంది కౌన్సిలర్లు సీతాలక్ష్మిపై అవిశ్వాస తీర్మానానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలకు ఫిర్యాదు చేశారు. దీనిపై క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ ఈ నెల 19న ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశిస్తూ స్పెషల్ ఆఫీసర్ని కూడా నియమించడం జరిగింది. రెండు వర్గాలుగా విడిపోయిన కౌన్సిలర్లను ఆకట్టుకునేందుకు ప్రస్తుత చైర్పర్సన్ సీతాలక్ష్మి, 36వ వార్డు కౌన్సిలర్ భీమా శ్రీవల్లిలు ఎవరికి వారు మున్సిపల్ చైర్పర్సన్ సీటును ఎలాగైనా దక్కించుకోవాలని ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో 36 వార్డులకు పోటీచేయగా బిఆర్ఎస్ పార్టీ తరపున 26 మంది, ఎనిమిది సిపిఐ నుండి, ఇద్దరు స్వతంత్ర్య కౌన్సిలర్లుగా ఎన్నికైయ్యారు. దీంతో మున్సిపల్ చైర్పర్సన్గా తొలినాళ్ళలో కాపు సీతాలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మున్సిపల్ చట్ట ప్రకారం నాలుగేళ్ళ పదవి గడిచిన అనంతరం సదరు చైర్పర్సన్పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చున్న నిబంధన ప్రకారం వ్యతిరేక వర్గం అవిశ్వాస తీర్మానానికి పట్టుబట్టారు. నలుగురు కో–ఆప్షన్ సభ్యులున్నప్పటికి ఓటువేసే హక్కు లేకపోవడం గమనార్హం. కాగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు అటు నుండి ఇటు... ఇటు నుండి అంటు జంప్కాకుండా ఉండేందుకు క్యాంప్ రాజకీయాలను బుధవారం నుండి ప్రారంభించారు. అయితే రెండు వర్గాలకు చెందిన కొంతమంది కౌన్సిలర్లు తాము క్యాంప్లకు వచ్చేది లేదంటూ భీష్మించుకూర్చున్నారు. అయినప్పటికి మహిళ కౌన్సిలర్లు ఎక్కువగా ఉండటం వలన వారి భర్తలతో సహా క్యాంపు రాజకీయాలకు వెళ్ళే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం బలబలాల ప్రకారం చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మికి 15 నుండి 17 మంది కౌన్సిలర్లు మాత్రమే మద్దతు పలుకుతున్నారని ప్రచారం జరుగుతుంది. చైర్పర్సన్ సీటు కోసం పోటీ పడుతున్న 36వ వార్డు కౌన్సిలర్ భీమా శ్రీవల్లి తరపున 22 మంది కౌన్సిలర్లతో కలెక్టర్కు వినతిపత్రం అందించినప్పటికి వారందరూ.. శ్రీవల్లి వైపే ఉన్నారా... లేదో... అర్థం కానీ పరిస్థితి నెలకొంది. అయినప్పటికి కూడా భీమా శ్రీవల్లి భర్త భీమా శ్రీధర్ ఎలాగైనా.. చైర్పర్సన్ స్థానాన్ని దక్కించుకుంటామని తోటి కౌన్సిలర్ల వద్ద వ్యాఖ్యనిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వివాదం రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ అదిష్టాన వర్గం దృష్టికి వెళ్లడంతో ఇరువర్గాల వారితో చర్చించి సమస్యను పరిష్కరించేందుకు చేసిన ప్రయత్నం విఫలమైంది. కాగా కాపు సీతాలక్ష్మి వర్గానికి చెందిన కొంతమంది కౌన్సిలర్లు వద్దిరాజు రవిచంద్ర ద్వారా మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్రావుల వద్దకు వెళ్లి సమస్యను వివరించినప్పటికి భీమా శ్రీవల్లి వర్గం మాత్రం పార్టీ అధిష్టానం వద్దకు వెళ్లలేదు. దీంతో చైర్పర్సన్పై అవిశ్వాస తీర్మానం కథ మొదటికే వచ్చింది. ఈ నెల 19న తప్పనిసరిగా మున్సిపల్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలంటూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో రెండు వర్గాలకు చెందిన కౌన్సిలర్లు క్యాంపు రాజకీయాలకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుత చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి వర్గం విశాఖపట్నం వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా భీమా శ్రీవల్లి వర్గం కొడైకెనాల్ వైపు వెళ్లేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని సమాచారం. అంతేకాక తమకు అనుకూలంగా ఓటువేసిన ఒక్కొక్క కౌన్సిలర్కు లక్షల్లో నగదును ముట్టచెపుతామని భీమా శ్రీవల్లి వర్గీయులు ప్రచారం చేస్తున్నారు. ఈ నెల 19న జరగనున్న సమావేశానికి వెళ్ళకుండా ఉండే కౌన్సిలర్లకు కూడా పెద్దఎత్తున డబ్బులు ముట్టచెప్పేందుకు సీతాలక్ష్మి వర్గీయులు ప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. కాగా ఇటివల జరిగిన సాధారణ ఎన్నికల సందర్భంగా సిపిఐ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఐదుగురు కౌన్సిలర్లు అటువైపు వెళ్లలా... ఇటు వైపు వెళ్లలా... అన్నది తేల్చుకోలేని దుస్థితి ఏర్పడింది. సిపిఐ పార్టీకి సంబంధించి ఉన్న ముగ్గురు కౌన్సిలర్లు ఆ పార్టీ నిర్ణయం మేరకు కట్టుబడి ఉంటామని బహిరంగంగానే చెపుతున్నారు. కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదులో సంతకాలు చేసిన 22 మంది కౌన్సిలర్లలో ఎంతమంది జారుకుంటారో... మరెంతమంది భీమా శ్రీవల్లి వైపు ఉంటారో... ఇదిమిద్దంగా ఉంది.

## ప్రవీణ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్.




చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– పట్టణపరిధిలో రామవరంలోని సాధన గ్రౌండ్లో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రవీణ్ మెమోరియల్ ఆర్.జెఎం కప్ సీజన్ 2 లీగ్ మ్యాచ్ లో అత్యుత్తమ క్రీడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారుడికి స్థానిక తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని రాజశేఖర్ బహుమతిని అందజేశారు.

## బూర్గంపహాడ్ ఎస్ఐ సుమన్

బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్) – బూర్గంపహాడ్ మండల నూతన ఎస్సైగా కె.సుమన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్సైగా పనిచేసిన రాజ్ కుమార్ కొత్తగూడెం సిసిఎస్ కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో కొత్తగూడెం సీసీఎస్ నుంచి ఎస్సైగా ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై పోలీసుస్టేషన్లో ఎస్సై నాగభిక్షం, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల రక్షణకు తనవంతు విధులు నిర్వర్తిస్తానని, పోలీసులకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు.



# పేదరికాన్ని వరించిన ప్రభుత్వ ఉద్యోగం

**-అంబేద్కర్ కాలనీలో సంబరాలు**
**-మాధవిని సన్మానించిన కాలనీవాసులు**

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – ఇష్టంతో కష్టపడి చదివితే ఎలాంటి ఇబ్బందులున్నా .. ఆటంకాలు ఎదురైనా.. అవాంతరాలు.. పేదరికం వెంటాడుతున్న... అనుకున్న లక్ష్యానికి చేరుకోవచ్చుని నిరూపించింది నిరుపేద కుటుంబానికి చెందిన కేసుపాక మాధవి. ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన ప్రభుత్వ నర్సింగ్ ఉద్యోగాల్లో మండల కేంద్రమైన బూర్గం పాడులోని అంబేద్కర్ కాలనీకి చెందిన మాధ విని ప్రభుత్వ ఉద్యోగం వరించింది. కొత్తగూడెం లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో నర్సింగ్ ఆఫీసర్ గా ఉద్యోగ బాధ్యతలు మాధవి స్వీకరించింది. ఈ మేరకు మండల కేంద్రమైన బూర్గంపాడులోని అంబేద్కర్ కాలనీ వాసులు ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించిన మాధవిని ఘనంగా సన్మానించి సత్కరించారు.

-పేదరిక వెంటాడుతున్న.. వదలని లక్ష్యం:
బూర్గంపాడులోని అంబేద్కర్ కాలనీకి చెందిన కేసుపాక భూషణం, వెంకటమ్మ దంపతులకు చెందిన కుమార్తె కేసుపాక మాధవిని అటు పేదరికం వెంటాడుతున్నా.. అనేక కష్టాలు ఎదురవుతున్న.. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే ఏకైక లక్ష్యంతో ముందుకు సాగింది. తల్లిదం డ్రులు కూలి నాలి పనులు చేసుకొని కుటుంబా న్ని పోషిస్తున్నారు. ఈ దంపతులకు కలిగిన నలు గురు సంతానంలో మూడో కుమార్తె మాధవి చిన్నతనం నుంచి చదువుల పట్ల ఎక్కువ మాకు చూపేది. ఒకటవ తరగతి నుంచి





పదవ తరగతి వరకు బూర్గంపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసాన్ని కొనసా గించిన మాధవి, ఇంటర్మీడియట్ ఎర్రుపాలెం మండలంలోని టీ.ఎస్.ఆర్.జె. సి. లో చదివింది. అనంతరం హైదరాబాదులోని ఉస్మానియా మెడి కల్ కాలేజీలో బిఎస్ నర్సింగ్, ఎంఎస్ నర్సింగ్ పూర్తి చేసింది. ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నర్సింగ్ ఉద్యోగ అవకాశాలు కల్పించ డంతో తొలిసారి ఉద్యోగ అవకాశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాన్ని మాధవి దక్కిం చుకుంది.

-మాధవిని సన్మానించిన కాలనీవాసులు:
బూర్గంపాడులోని అంబేద్కర్ కాలనీకి చెందిన మాధవి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం పట్ల బూర్గంపాడు అంబేద్కర్ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మాధవిని పూల మాలతో శాలువాలతో సన్మానించి సత్కరించారు.అదేవిధంగా అంబేద్కర్ యువజన నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతున్న యువతకు మాధవి ఆదర్శంగా నిలుస్తుందని వారు అన్నారు. చదు వుకు పేదరికం, కష్టాలు, ఇబ్బందులు ఎదురైనా అనుకున్న లక్ష్యం సాధించినప్పుడు కష్టాలకు తగ్గ ప్రతిఫలం తప్పక లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేసుపాక పుల్లయ్య, కేసుపాక రఘురాం, కేసుపాక డాక్టర్ మహేష్, కేసుపాక రాజేష్, తోకల శంకర్ రావు,పుట్టి ప్రసాద్ ,తోకల నాగరాజు, తోకల రాము, కదారి శ్రీను,అలవాల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నారి శక్తి వందన్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి





**– బీజేపీ జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్**
**–ఈనెల 23 న మహిళా స్వయంసేవక సంఘాలతో నరేంద్రమోదీ వర్చువల్ సమావేశం**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కొత్తగూడెం బీజేపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం నారి శక్తి వందన్ అభియాన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ హాజరై ప్రసంగించారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోల సభ్యులతో ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 23న నేరుగా వర్చువల్ సమావేశాన్ని నిర్వహిస్తారని, ఈ కార్యక్రమాన్ని ప్రతి మండలంలో పెద్ద సంఖ్యలో డ్వాక్రా గ్రూప్ మహిళలు వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. మహిళలకు ఆర్థిక స్వావలంభన కల్పించే విధంగా ఆనాటి ప్రధాని స్వర్గీయ అటల్ బీహార్ వాజ్ పేయ్ ఈ సంఘాలను ఏర్పాటు చేశారని అన్నారు. ఈకార్యక్రమంలో అభియాన్ కోఆర్డినేటర్ చింతలంచెర్వు శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిర్రా సరస్వతి,మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ముక్కెర కొటేశ్వరి, ఎంపీటీసీ స్వాతి, జిల్లా ఉపాధ్యక్షుడు బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు కొమ్ము వంశీ కుమార్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్, దోమల రమేష్, ఎండీ సలీం,బాలరాజు,జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేష్ , గొడుగు శ్రీధర్, భూక్య రాజేష్, బాలాజీ నాయక్,లింగం పల్లి రమేష్,అనుమొల శ్రీనివాస్, రామ్మోహన్ రావు,దారా నాగేశ్వరరావు, శివప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన సదస్సు

అశ్వాపురం,సూర్య (మేజర్న్యూస్) – మండలపరిధిలోని మొండికుంట గ్రామ పంచాయితీ కార్యాలయం లో మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో బాగంగా ఐటీసీ సంస్థ చేయూతతో మమత ఎన్జీఓ వారు ఎస్హెచ్జి డ్వాక్రా గ్రూప్ మహిళలకు మాతా శిశు సంరక్షణ మీద మంగళవారం అవగాహన కల్పించడం జరిగినది. అలాగే స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ స్వర్ణ లత, ఎంపీటీసీ కమటం నరేష్ , సెక్రెటరీ ప్రవీణ్కు జ్యూట్ బ్యాగ్స్, మోమెంటో ఇచ్చి సత్కరించడం జరిగింది .ఈ కార్యక్రమా నికి వచ్చిన వారికీ జ్యూట్ బ్యాగ్స్ ఇచ్చి మాతా శిశు సంరక్షణ, ఎనీమియా,



పౌష్ఠిక ఆహార లోపం గురించీ మహిళా సంఘాల సభ్యులకి తెలియ చేయవలసింది గా కోరటం జరిగింది.అలాగే తహశీల్దార్ స్వర్ణలత ప్లాస్టిక్ నిర్మూలన కోసం తీసుకోవలసిన చర్యల గురించి స్కూల్లో పిల్లలకు, మహిళలకు వివరించారు. అలాగే గ్రామంలోని కిరాణా షాపుల్లో ప్లాస్టిక్ వాడవద్దని సెక్రటరీ ప్రవీణ్ షాప్ యజమానులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటీసీ మమత ఎన్జీఓ డిస్టిక్ కోఆర్డినేటర్ అనిల్ ,మమత స్టాఫ్, స్కూల్ హెచ్ ఎం కనకమహాలక్ష్మి, డ్వాక్రా విఓఏలు ,డ్వాక్రా మహిళలు ,గ్రామ మహిళలు

## యాష్ ట్యాంకర్ బోల్తా... డ్రైవర్ కు గాయాలు





పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని మల్లారం మూలమలుపు వద్ద మరో ప్రమాదం జరిగింది. మంగళవారం సాయంత్రం మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిపై మల్లారం మూలమలుపు వద్ద మణుగూరు బిటిపిఎస్ నుండి యాష్ లోడ్ తో తాండూరు వెళుతున్న యాష్ ట్యాంకర్ రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కి గాయాలు అవ్వగా గమనించిన స్థానికులు 108కు, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సీఐ శివప్రసాద్, ఎస్సై వెంకటప్పయ్య ప్రమాద స్థలానికి చేరుకొని ప్రమాదంపై స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గాయాలు పాలైన డ్రైవర్ ను చికిత్స నిమిత్తం మణుగూరు 100 పడకల ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లుగా సమాచారం. మూలమలుపును పరిశీలించి వెంటనే స్పందించిన సీఐ శివప్రసాద్ వేగ నియంత్రణ డ్రమ్ములను తక్షణమే ఏర్పాటు చేశారు. మూలమలుపుల వద్ద వేగంగా వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కావున డ్రైవర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## గిరి బిడ్డలకు ర్యాంకుల పంట....!.

**-జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో గురుకులం బాలికల హవా**
**-35 మందిలో 18 మంది మెయిన్స్ కు అర్హత పొందిన గిరి బిడ్డలు**
**-అభినందించిన కళాశాల ప్రిన్సిపల్**

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం గిరిజన గురుకుల బాలికలు తమ ప్రతిభ చాటారు. జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో గిరి బిడ్డలు మెరిశారు. విడుదలైన పరీక్ష ఫలితాల్లో ర్యాంకుల పంట సృష్టించారని గురుకులా ల ప్రిన్సిపాల్ ఎం, దేవదాస్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది భద్రాచలం గిరిజన గురుకులానికి చెందిన 35 మంది ఎంపీసీ బాలికలు జేఈఈ మెయిన్స్ పరీక్షకు హాజరయ్యారు. మంగళవారం విడుదలైన జేఈఈ పరీక్ష ఫలితాల్లో ఈ 35 మంది బాలికల్లో 18 మంది జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు క్వాలిఫై కావటం గమనార్హంగా ఉందన్నారు.ఇందులో డి ఐశ్వర్య 79.065, కే శ్రావణి 74.57, ఇర్ఫాస్వాంజిత 68.2, టి సింధు 67.83 శాతం ఫలితాలు సాధించారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల నుంచి హాజరైన 35 మంది గిరిజన బాలికల్లో 18 మంది జేఈఈ మెయిన్స్ అర్హత సాధించి అడ్వాన్స్ కు క్వాలిఫై అవ్వటం అభినందనీయమని, గిరిజన గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ ఎం దేవదాసు పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో జరిగిన సమావేశంలో జేఈ మెయిన్స్లో సత్తా చాటిన గిరి బిడ్డలను ఆయన అభినందించారు. భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ ప్రత్యేక శ్రద్ధ ఆర్.సి.ఓ. టి.వెంకటేశ్వర రాజు ప్రోత్సాహం, గిరిజన గురుకుల సొసైటీ అధికారుల పర్యవేక్షణ, అంకిత భావంతో పాఠాలు బోధించిన లెక్చరర్ల కష్టం, గిరిజన బాలికలు చదువులో రాణించటానికి దోహదపడుతోందని అన్నారు. గతంలో కూడా ఇదే కళాశాల నుంచి1 ఐఐటి,12 ఎన్ఐటీలు,1 జి.ఎఫ్.టి.ఐ,1 ట్రిపుల్ ఐటి,1 ఐజర్,1 ఎంబీబీఎస్ సీట్లను భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల బాలికలు సాధించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీలో రైతులపై కాల్పులను ఖండించండి

**– ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే సీతారామయ్య.**



ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్) – దేశవ్యాప్తంగా రైతులు అఖిల భారత కిసాన్ మోర్చా పిలుపుమేరకు స్వామి నాథన్ కమీషన్ సిఫారసుల ప్రకారం గిట్టుబాటు ధరలు కావాలని, రైతు వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలని, వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టిన రైతులపై మంగళవారం టియ్యర్ గ్యాస్ ను ప్రయోగించడం అత్యంత దుర్మార్గమైందని ఐఎఫ్ టియు తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య అన్నారు.మోడీ ప్రభుత్వం ప్రజల విజ్ఞప్తులను విన్నపానాలను వినటానికి సైతం నిరాకరిస్తున్నదని దేశవ్యాప్తంగా అడవులను సాగు భూములను బడా కార్పొరేట్లకు అప్పగించడానికి పూనుకున్నదని ఇందులో భాగంగా మూడు రైతు వ్యతిరేక చట్టాలని తెచ్చారని ఆయన అన్నారు. 2022లో దేశవ్యాప్తంగా 550 రైతు సంఘాల నాయకత్వంలో సంవత్సరంనరపాటు ఢిల్లీలో నిర్వహించిన ఆందోళన రైతులు చేశారని ఈ సందర్భంలో 700 మంది రైతులు ఉద్యమంలో బలయ్యారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎన్నికల దృష్టితో రైతు చట్టాలను రద్దు చేస్తున్నట్లు రైతులను నమ్మించిన మోడీ ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరలు వ్యవసాయాన్ని ఆదుకునే చర్యలు చేపట్టలేదని విమర్శించారు.రైతులపై నేడు జరిగిన కాల్పులను నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఈ దుర్మార్గపు చర్యను ఖండించాలని ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఈనెల 16 న జరిగే బంద్ కు సిపిఎం సంపూర్ణ మద్దతు

**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – భారత దేశంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్ ,మతతత్వ విదానాల నుంచి దేశాన్ని రక్షించుకోవడం కోసం ఫిబ్రవరి 16 న జరిగే దేశ వ్యాప్త సమ్మె, బంద్ కు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, పోతినేని సుదర్శన్ లు తెలిపారు. మంగళవారం మంచికంటి భవన్ లో సిపిఎం జిల్లా ప్లీనరీ సమావేశం నిర్వహించారు. సమావేశాల ప్రారంభ సూచికగా సిపిఎం సీనియర్ నాయకులు కాసాని అయిలయ్య పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎజె రమేష్, ఎం.జ్యోతి,కె.పుల్లయ్య లు అధ్యక్షవర్గం గా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ దేశాన్ని రక్షించాల్సిన పాలకులు దేశాన్ని లూటీ చేస్తున్నారన్నారు. దేశ సంపదను, కార్మిక, కర్షక హక్కుల ను కాపాడుకోవడం కోసం ఫిబ్రవరి 16 న జరిగే దేశ వ్యాప్త సమ్మె, బంద్ లో ప్రజాస్వామిక వాదులు, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతూ, రైతులు, సామాన్య ప్రజలను దోపిడీ చేస్తున్నదని విమర్శించారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని,కనీస మద్దతు ధర చట్టం చేయాలని, కార్మిక చట్టాల మార్పులను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని,కనీస వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పేదలను ధనవంతు లను చేస్తానని మాయమాటలు చెప్పిన మోడీ వందల కోట్ల ఆస్తి పరులకు దేశాన్ని అమ్మకానికి పెట్టారని విమర్శించారు. ఈకార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ నాయకులు ఎం సాయిబాబు, బస్సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి, ఎంబి నర్సారెడ్డి,కారం పుల్లయ్య,లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీదర్, దొడ్డ రవికుమార్, భూక్యా రమేష్, వీర్ల రమేష్, నిమ్మల వెంకన్న, ముదిగొండ రాంబాబు, యలమంచిలి వంశీ,గద్దల శ్రీను,కొండబోయిన వెంకటేశ్వర్లు,ఎస్ ఏ నబి,కున్సోత్ ధర్మ, దొడ్డ లక్ష్మీనారాయణ, పిట్టల అర్జున్, గంగ, పద్మ, డి.వీరన్న, ఎస్ లక్ష్మి, బి.వీరభద్రం , హరిక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు



# ఈనెల 16న జరుగు దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయండి

**-పోస్టర్ ఆవిష్కరించిన అఖిలపక్ష నాయకులు.**



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, మోడీ ప్రభుత్వం వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటించాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని మండల కేంద్రంలో మంగళవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో భగత్ సింగ్ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల పక్షం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది. అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదు. అనేక పోరాటాలతో త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను తెచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం.ముమ్మాటికి ఈ 4 లేబర్ కోడ్ లు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. కనీస వేతనాలు నిర్ణయించే విధానాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కు సమ్మె ఆ సమ్మె చేస్తున్నటువంటి కార్మికుల మీద నానా రకాలుగా ఇబ్బంది పెడుతూ అక్రమ కేసులు పెడుతూ చిత్రహింసలు పెడుతుందన్నారు. ఈనెల 16న జరుగు దేశవ్యాప్త సమ్మెకు గ్రామీణ భారత్ బంద్‌కు అమాలి కార్మిక రంగం, ఆటో వర్కర్స్ యూనియన్ వ్యవసాయ కూలీలు ఆశ వర్కర్లు మధ్యాహ్న భోజన వర్కర్లు అంగన్వాడి టీచర్స్ తదితర కార్మిక వర్గ యూనియన్ల నుండి పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు మెస్ గోపాల్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వజ్జ పగడయ్య, మండల్ కోఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం మాజీ జెడ్పిటిసి గొగ్గెల లక్ష్మి, గుంతోజు శివ, నిట్ట అబ్బి తదితరులు పాల్గొన్నారు.

# ఆనాటి మేడిగడ్డ సందర్శనలో అరెస్ట్ అయిన ఇల్లందు కాంగ్రెస్ నేత ఇబ్రహీం



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–కాలేశ్వరం మేడిగడ్డ ఎత్తిపోతల పథకం పై జరిగిన అవినీతిని, అక్రమాలను బయట పెట్టాలని రెండేళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన చలో మేడిగడ్డ కార్యక్రమానికి హాజరైన పరిషత్ ఇల్లందు నియోజకవర్గ చైర్మన్ ఎండి ఇబ్రహీం కాంగ్రెస్ నేతలతో పాటు అరెస్టయ్యారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీసు బలగాలతో పరకాల మండలంలో అనాటి కాంగ్రెస్ నేతలైన బట్టి విక్రమార్క, దుద్దిల శ్రీధర్ బాబు, దనసరి అనసూయ, జీవన్ రెడ్డి లతో కలిసి వెళ్తుండగా అరెస్టు చేసినట్లు ఇబ్రహీం తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా ప్రయాక్షేత్రంలోనికి వస్తాయని, విచారణ జరిపి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకుంటారని ఆయన అన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ గుప్త పై దాడి అమానుషం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ గుప్త పై దాడి అమానుషమని, ఉసిగోల్పిన దుర్మార్గులను ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ఇల్లందు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు అర్వపల్లి రాధాకృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షులు పుల్లూరు సతీష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజసేవయే పరమావధిగా పనిచేస్తున్న ఆర్యవైశ్యులపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. వ్యవసాయ మార్కెట్లో ఎవరో తప్పు చేస్తే రాజకీయ కక్షలతో ఒక్క మహిళపై కక్షపూరితంగా దాడులకు ఉసిగొల్పడం సమాజానికి సిగ్గుచేటని అన్నారు. మహిళలను గౌరవిస్తున్న ఈ సమాజంలో ఇలాంటి విష సంస్కృతిని ప్రేరేపించటం తగదన్నారు. మార్కెట్లో జరుగుతున్న అవకతవకలపై నిజ నిర్ధారణ కమిటీ వేసి దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి తప్ప, చట్టాన్ని చేతుల్లో తీసుకొని హింస కు పాల్పడడం తగదన్నారు. సమాజంలో ఆర్యవైశ్యులను చిన్నచూపు చూడడం మానుకోవాలని లేనిచో వారి సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. తక్షణమే దాడికి పాల్పడిన, ప్రేరేపించిన సమాజ ద్రోహులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు.,ఈ కార్యక్రమం లో వ్యామసాని జనార్ధన్ రావు., తాటిపల్లి సుబ్బారావు, యెలుగూరి మధుబాబు, సైప రాజశేఖర్, చందా చక్రధర్, కండె రమేష్ గందె సురేష్, రామిది శంకర్, మేడా రాకేష్.,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# చింతలచెర్వు మినీ ట్యాంక్ బ్యాండ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

**– డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పాత పాల్వంచలో చింతలచెర్వు కట్టపై నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బ్యాండ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రూ 10 కోట్ల వ్యయంతో పాత పాల్వంచ చింతలచెర్వు మినీ ట్యాంక్ బ్యాండ్ నిర్మాణ పనులను మంగళవారం కొత్వాల పరిశీలించారు. నిర్మాణ వివరాలను ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ట్యాంక్ బ్యాండ్ నిర్మాణం కోసం రైతులు యాసంగి పంటను నిలిపివేశారని, నిర్మాణాల్లో జాప్యం జరిగితే రెండో పంట కూడా వేయలేక రైతులు అప్పులపాలు అవుతారన్నారు. పాత పాల్వంచలో ఇంటింటికి మంచినీటి సరఫరాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కొత్వాల మున్సిపల్ అధికారులను కోరారు. మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, రానున్న వేసవిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఏఈ రాజేష్, ఇరిగేషన్ ఏఈఈ బానోత్ మంగు నాయక్, కాంట్రాక్టర్ చిట్యాల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడిగా దేవి బాల కిరణ్ శర్మ..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల బిజెపి పార్టీ నూతన అధ్యక్షుడిగా ఈదూరి దేవి బాల కిరణ్ శర్మ నియమకం అయ్యారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్ నియమక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం ముందుకు సాగుతుందని, మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతానని, బిజెపి కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానన్నారు. నూతన అధ్యక్షుడిని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## గుండెపోటుతో గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్ మృతి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని సులానగర్ గ్రామ పంచాయతీకి చెందిన పాసిని భద్రగిరి గత కొన్ని సంవత్సరాలుగా మిషన్ భగీరథ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు, మంగళవారం తెల్లవారుజామున ఆయనకు గుండెపోటు తో మరణించాడు, మృతునికి భార్య ఒక కొడుకున్నారు ,భద్రగిరి మరణ వార్తతో కుటుంబంలో ఇటు గ్రామంలో విషాదఛాయలు ఆలయముకున్నాయి , కరోనా సమయంలో సైతం , గ్రామంలో ప్రజలకు దాహార్తి తీర్చుట కొరకు చాలీచాలని జీతంతో ప్రతి ఉదయమే ప్రతి కుటుంబానికి నీరందించారని, కుటుంబంలో అండగా ఉండవలసిన వ్యక్తి వెళ్లిపోయారని ఆ కుటుంబ పరిస్థితులను తలచుకుని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు , రెక్కాడితే గాని డొక్కాడని ఈ కుటుంబానికి అండ ఎవరో అని గ్రామస్తులు అంటున్నారు, అనంతరం గ్రామపంచాయతీ అధికారి ఎస్ సుజిత, కార్యదర్శి పవిత్ర , పారిశుద్ధ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన, ఆర్థిక సహాయం రూ 10,000 అందజేశారు కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గుంటి భాస్కర్, కనతాల అన్నాజీ, బిచ్చు , సరికొండ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం



అశ్వారావుపేట రూరల్, (మేజర్‌న్యూస్)–మండల పరిధిలోని వినాయకపురం అంగన్‌వాడీ కేంద్రంలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో వైఆర్జీ కేర్ లింక్ వర్క్ స్కీం వర్కర్ స్వప్న మాట్లాడుతూ హెచ్ఐవి అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని తెలిపారు. హెచ్ఐవి సోకిన వారు క్రమం తప్పకుండా ఎఆర్‌టిలో మందులు వాడాలన్నారు. అదే విధంగా 18 సంవత్సరాలు నండిన ఆరోగ్యవంతులు రక్తదానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్త శకుంతల, గ్రామ స్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) ఈనెల 16న దేశవ్యాప్త కార్మిక కర్షకుల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలనీ ఆటో లారీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు లకావత్ నరేష్, కార్యదర్శి గుగులోతు మదార్ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులకు కర్షకులకు రైతులకు నష్టం పరిచే జీవోలను తీసుకొచ్చి బడా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా మోదీ చేస్తున్నారని, దీన్ని ప్రతి ఒక్క కార్మిక సంఘాలు రైతు సంఘాలు వ్యతిరేకిస్తూ ఈ నెల 16వ తారీఖున జరిగే దేశ వ్యాప్త గ్రామీణ బందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోతు రవి. బానోతు నవీన్. బానోతు అశోక్. కే వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.



# టేకులపల్లి మండలంలో అధికారుల బదిలీలు

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – మండలంలో అధికారుల బదిలీలు భారీగా జరిగాయి. తహశీల్దార్ కృష్ణవేణి బదిలీ కాగా ఆమె స్థానంలో డోర్నకల్ నుంచి ఎన్. నాగ భవానీ నియామకం అయ్యారు. ఎంపీడీవో వీరబాబు బదిలీ కాగా ఆయన స్థానంలో జి. రవీందర్ రావు నియామకం అయ్యారు. టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి బదిలీ కాగా ఆయన స్థానంలో తాటి పాముల సురేష్ బదిలీపై వచ్చారు. టేకులపల్లి ఎస్ఐ రమణారెడ్డి బదిలీ కాగా ఆయన స్థానంలో షేక్ సైదా రవూఫ్ నియామకం అయ్యారు. మండలంలోని బోడు ఎస్ ఐ రంజిత్ బదిలీ కాగా ఆయన స్థానంలో పి. శ్రీ కాంత్ ఎస్ఐ గా బదిలీపై వచ్చారు.

## ఈనెల 16 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి



**–ఏఐటియుసి నేతలు దేవలపల్లి శంకర్, బంధం నాగయ్య**

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులందరూ విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన కాంట్రాక్ట్ కార్మికుల ఫిట్ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి సాంబ, శ్రీనివాసచారి, రవీందర్, తరుణ్ ,వెంకన్న, ఎల్లమ్మ, గంగ, లక్ష్మణ్, బావ్ సింగ్, జమున,రాజేశ్వరి, సైదమ్మ, లీల తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీ గోరియ తండా గ్రామంలో సీసీ రోడ్డు పనులకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భూక్యా సోనా , స్థానిక ఎంపీటీసీ సభ్యులు నునావత్ గోవింద్ మంగళవారం శంకుస్థాపన చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎప్పటికప్పుడు అధికారులు నిర్మాణ పనులు పర్యవేక్షణ జరపాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బానోతు నెహ్రు నాయక్, సురేష్, జబ్రి వీర్ సింగ్, హనుమంతు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, మోతిరామ్, రామ్ చందర్, రవి రమేష్, రాజా మోహన్, మహేష్, రమేష్, ఉదయ్, కిరణ్, ఆది, రాములు, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**– ఎస్ కేఎం రాష్ట నాయకులు ముద్దా బిక్షం**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–ఈ నెల 16 జరిగె దేశావ్యాప్త సమ్మె గ్రామిణ బంద్ నుజయప్రదంచెయాలని కోరుతూ ప్రజాపంధా జిల్లా కార్యలయంలో పోస్టర్ అవిష్కరణ చెయటం జరిగింది. ఈ సందర్బంగా ఎస్ కేఎం రాష్ట నాయకులు ముద్దా బిక్షం మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎందరో ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలని బిజెపి మోడీ ప్రభుత్వం రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని పనిగంటలను పెంచివేసిందన్నారు. మోడీ దేశానికి ప్రధాని అయితే పేద వారందరికీ న్యాయం జరుగుతుందని ఆశతో ఓట్లు వేసిన ప్రజలందరినీ మోసం చేశాడన్నారు.అసంఘటిత రంగంలో హమాలీ కార్మికులు పొద్దంతా మూటలు మోసి భుజాలు కాయలు కాసిన మోకాళ్ళ నొప్పులతో బతుకు జీవుడా అని కుటుంబాన్ని చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవి తాలు గడుపు తున్నారని, రైతు చట్టల పట్ల మెండి వ్యవహరిస్తున్న మెదికి తగ్గిన గుణ పాఠం చెప్పాలన్నారు. దేశంలోనే కార్మిక సంఘాలు విప్లవ సంఘాలు మోడీ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న దేశవ్యాప్త సమ్మె పిలుపునిచ్చాయని ఈ పిలుపులో కార్మికులు, ప్రజలు, రైతులు లందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బానోత్ దర్మ,అమర్లపూడి రాము, గొపాల్ రావు.పెద్దబొయిన సతీష్ ,యం.రాజశేఖర్ లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా బండారు చంద్రశేఖర్



అశ్వారావుపేట టౌన్, (మేజర్‌న్యూస్)– భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షునిగా బండారు చంద్రశేఖర్ నియామకం కాబడ్డారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు కెవి రంగా కిరణ్ బండారు చందును మండల అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బిజెపి సిద్ధాంతం, ఆదర్శాలకు అంకితమై నీతి నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని, గ్రామాల్లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని, పార్టీని విస్తరింప చేయాలని ఉత్తర్వులు జారీ చేస్తూ నియామక పత్రాన్ని చంద్రశేఖర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియమించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలుపుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## ఈనెల 15వ తేదిన బస్టాండ్ సెంటర్లో అన్నదానం

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– సేవలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15న 285వ జయంతి సందర్భంగా టేకులపల్లి మండలం బస్టాండ్ సెంటర్లో సేవలల్ మహారాజ్ బోగ్ బండర్, అన్నదాన కార్యక్రమం కలదు నంగర బేరి జిల్లా అధ్యక్షుడు భూక్య లాలు నాయక్ ఆధ్వర్యంలో జరుగును భక్తులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు

### గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు కాస్తల సత్యనారాయణ,మోదుగు వేలాద్రి



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలోగెజిటెడ్ అధికారుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్నాయి.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము (ఐ.డి. ఓ. సి)నందు ఖజానా కార్యాలయము,ప్లానింగ్ డిపార్ట్మెంట్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీస్, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్, మైన్స్ అండ్ జువాలజీ , రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్, హార్టికల్చర్ సెరికల్చర్ డిపార్ట్మెంట్ ఆఫీస్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్,డి.ఆర్.డి ఏ, ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న గెజిటెడ్ అధికారులు అందరికీ టీజీవో సభ్యత్వమును సంఘం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం ముమ్మరంగా చేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి మద్దతుగా ఖమ్మం జిల్లాలోని నాన్ గెజిటెడ్ యూనియన్ జిల్లా నాయకులు కొణిదెల శ్రీనివాస్ గుంటుపల్లి శ్రీనివాసరావు కొమరగిరి దుర్గాప్రసాద్, రవీంద్రబాబు నగేష్ వినయ్, సౌజన్య, నూర్జహాన్ బేగం, రేష్మ, మాధవి, కత్తుల రవి మద్దతు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో జిల్లా ట్రెజరర్ శేషు ప్రసాద్ అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్వి కృష్ణారావు నయీమ్ పాషా మంజుల తమ్మిశెట్టి శ్రీనివాస్ మోదుగు వెంకటేశ్వర్లు గెజిటెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పెనుబల్లి మండల ఎంపీడీఓగా అన్నపూర్ణ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి ఎంపీడీవో డి. శ్రీనివాస్ బదిలీ అయ్యారు. పార్లమెంట్ ఎన్నికల బదిలీల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. పెనుబల్లి మండల పరిషత్ నూతన అధికారిగా డి. అన్నపూర్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అన్నపురెడ్డి మండల ఎంపిడిఓ విధులు నిర్వహించిన అన్నపూర్ణను పెనుబల్లి మండలానికి బదిలీ చేశారు. బాధ్యతలు చేపట్టిన నూతన ఎంపీడీవో అన్నపూర్ణకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గా బాదావత్ శ్రీను



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** జిల్లా కేంద్రంలోని బంజారా భవన్ ఖమ్మం నందు తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కమిటీని రాష్ట్ర శాఖ వారి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కామేపల్లి మండలంకు చెందిన బాదావత్ శ్రీను ను ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బాదావత్ శ్రీను మాట్లాడుతూ, జిల్లా అధ్యక్షులుగా తమను ఎన్నుకున్నందుకు రాష్ట్ర శాఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు . సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, గిరిజన ఉద్యోగుల సమస్యల పట్ల అహర్నిశలు శ్రమిస్తానని తెలియజేశారు. పిఆర్సి కమిటీని సత్వరమే నివేదిక సమర్పించాలని పెండింగ్ బిల్లులను సకాలంలోనే అందజేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఒక లక్ష డెబ్బై వేల మంది ఉద్యోగస్తులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తెగ రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు గంగావత్ శ్రీనివాస్ నాయక్, రామచంద్రు నాయక్ , సారంగ పాని గుగులోత్ నాగేశ్వరరావు నియామక పత్రాలు అందజేశారు.

## మంత్రి సీతక్క సేవా స్ఫూర్తితో ముందుకు సాగుతా సాగబోయిన పాపారావు





**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** సేవే లక్ష్యం.. సేవే మార్గంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్%ఇ% మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దానసరి అనసూయ సీతక్క సేవ స్ఫూర్తితో ముందుకు సాగుతామని లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సాగబోయిన పాపారావు అన్నారు.కేసుపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని చదువుతున్న నిరుపేద, ఆదివాసి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి ఏ స్థాయిలో ఉన్న కన్నతల్లి ని, ఉన్న ఊరుని మర్చిపోకుండా తనకు చేతనైన సహాయం అందించడంలో ఉన్న తృప్తి జీవితంలో ఎక్కడా లభించదని అన్నారు. కేసుపల్లి ప్రాథమిక పాఠశాలలో అక్షరమై అత్యున్నత మైన విశ్వవిద్యాలయం ఉస్మానియా యూనివర్సిటీలో ఆదివాసి ప్రజల స్థితిగతులపై పరిశోధన పట్టభద్రుడుగా ఎదిగి సమాజ శ్రేయస్సు కోసం సామాజిక కార్యక్రమాలలో తన వంతు సహాయాన్ని అందిస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, నోట్ పుస్తకాలు, వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి స్టడీ మెటీరియల్ వంటి సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మామిడాల మల్లేష్, ప్రతినిధులు ఆరే విజయ్, సాగబోయిన బుజ్జి బాబు, శివరామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, రామారావు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న గ్రామీణ బంధు, సమ్మెను జయప్రదం చేయండి - వేములకొండ



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...** కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న గ్రామీణ బంధు సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వేములకొండ రమేష్ కార్యకర్తలు,సానుభూతి పరులకు విజ్ఞప్తి చేశారు.మండలంలోని పలుగ్రామాలలో ఆయన బందును విజయవంతం కోరుతూ పర్యటించారు.చిన్నగోపతి గ్రామంలో జరిగిన సమావేశంలో రమేష్,రైతు సంఘం జిల్లా నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పది సంవత్సరాలు కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవన ఆదాయం పడిపోయి పేదల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నది ఆక్స్ ఫామ్ నివేదక ప్రకారం దేశంలో 80 కోట్ల మంది దారిద్ర రేఖకు దిగువుగా మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ లో రాబోతున్న పార్ల మెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీజేపీ మోదీ ప్రభుత్వం రాయితీలను ప్రకటిస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వ కంగా హామీ ఇచ్చిందని ఆ హామీని ఇప్పటి వరకు కూడా అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టెందుకు పూనుకున్న ప్రభుత్వాన్ని గద్దె దించుటకు సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ తెలంగాణ రాష్ట్రం 18 డిమాండ్స్ తో ఫిబ్రవరి 16న గ్రామీణ బంధు సమ్మెను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.బంధు కు సంబంధించిన కర పత్రలను గ్రామస్తుల కు అందించారు. ఈ సమావేశ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు కంపసాటి వెంకన్న, పాపగంటి సుదర్శన్, గుణగంటి వెంకట లక్ష్మీనారాయణ, మణిగ కోటేశ్వర రావు, తమ్మనబోయిన ముత్తయ్య, మరియు గ్రామ రైతులు కార్మికులు పాల్గొన్నారు

## మదర్సా రుఖయ్య ( ర. జి.) లిల్ బనాత్ రెండవ వార్షికోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ

**ఖమ్మం సూర్య ప్రతినిధి:** మదర్సా రుఖయ్య (ర.జి) బనాత్ రెండవ వార్షికోత్సవ సభ ఈనెల 18వ తేదీన ఖమ్మం నగరంలోని సెయింట్ మేరీస్ పాఠశాల ఆవరణలో ఆది వారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి పది గంటల వరకు నిర్వహిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం మదర్సా రుఖయ్య (ర.జి) బనాత్ లో వార్షికోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మదర్సా కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ , ఇమామ్ ఎ ఖతీబ్ మస్జిదే అస్హబుల్ ముఫ్తీ అబ్దుల్ ఖాలిక్ సహాబ్ మాట్లాడుతూ తమ మదర్సా రుఖయ్య ( ర .జి ) బనాత్ రెండవ వార్షికోత్సవ మహాసభను ఈ నెల 18 న స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో స్త్రీ లకు విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్య మహిళల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందన్నారు. ఇస్లామియా దారుల్ ఉలుమ్ ( ఖమ్మం , కాల్వొడ్డు సదర్, జమియతే ఎ ఉలమా హింద్ జిల్లా అధ్యక్షులు మౌలానా సయీద్ అహ్మద్ ఖా స్మీ అధ్యక్షతన జరిగే ఈ సభకు ముఖ్య అతిథులుగా దారుల్ ఉలూమ్. రషీదియ (హైదరాబాద్ ) నిర్వాహకులు ముఫ్తీ అహమదుల్లా నిసార్ ఖాస్మి , ప్రొఫెసర్ హదీస్, డాక్టర్ ముఫ్తీ ఆజామ్ సహబ్ నద్వి తదితరులు హాజరవుతారని ప్రకటించారు. వార్షికోత్సవ సభ సందర్భంగా మహిళలకు ప్రత్యేక పరదా సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ మదర్సా కు చెందిన పదిమంది అమ్మాయిలు ఆలిమా కోర్సు పూర్తి చేసుకొని , ఆధ్యాత్మిక రంగంలో సేవలు అందించడానికి పాఠశాల నుండి నిష్క్రమిస్తున్నట్లు చెప్పారు . తమ సభలో పెద్ద ఎత్తున పాల్గొని, తమ కార్యక్రమానికి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ముఫ్తీ ఇజ్రాయిల్ , ముఫ్తీ అబ్దుల్ కలాం , మౌలానా సర్వర్,నిజామ్, గౌస్, నయ్యర్, ఖలీల్, హసన్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయండి

**అఖిల పక్ష రాజకీయ, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల నాయకులు**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్ చేయాలని అఖిల పక్ష రాజకీయ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సిఐటియూ కార్యాలయంలో సిఐటీయూ మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు అధ్యక్షతన అఖిల పక్ష రాజకీయ, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల ఉమ్మడి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్ష రాజకీయ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు చింతలచెర్వు కోటేశ్వరరావు, గాలి దుర్గారావు, దొండపాటి నాగేశ్వరావు, యంగల ఆనందరావు, రావుట్ల సత్యనారాయణ, బంధం శ్రీనివాసరావు, బంధం నాగేశ్వరావులు మాట్లాడుతూ.. భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన 75 సంవత్సరాల పాలనలో కార్మిక వర్గ హక్కులను కాలరాసేవిధంగా బహిరంగంగానే కార్మిక చట్టాలను మార్చేసి, కార్మికులను కట్టు బానిసలుగా మార్చిన ఘనత నరేంద్రమోడికే దక్కుంతుందన్నారు. కార్మిక కనీస వేతనం రూ.25 ఇవ్వాలని ఉద్యమాలు, పోరాటాలు చేస్తుంటే, ఒక్క రోజుకు రూ.175 మోదీ చెప్పుతునే, మరో పక్క సంవత్సరంలో ఆదానీ, అంబానీలకు కేంద్రం ప్రభుత్వం రూ.24 వేల కోట్లను బ్యాంకు రుణాలను మాఫీ చేయడమే కాక కార్పోరేట్లను పనులను పెద్ద ఎత్తున్న తగ్గించిందన్నారు. ఎటువంటి సామాజిక భద్రత లేకుండా కార్మికులు పనిచేస్తున్నారని, ఫిక్సడ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ను తెచ్చిన మోదీ ప్రభుత్వం యాజమాన్యానికి



అనుకూలంగా వ్యవహరిస్తూ, యాజమాన్యం వారికి వారే సెల్ఫ్ సర్టిపికెట్స్ ఇచ్చే కొత్త పద్దతిని పట్టుకువచ్చారాన్నారు. మహిళ కార్మికులకు టాయిలెట్ సౌకర్యం, మెటర్నిటీ సెలవు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. అత్యంత దుర్భర పరిస్థితులలో పని ప్రాంతాలలో కార్మికులు పనిచేస్తున్నారని, ఇది వారి రోజు జీవనాన్ని ప్రభవితం చేస్తుందన్నారు. కార్మిక సమస్యలపై ఈ కాలంలో దేశమంతా పోరాటాలు, ఉద్యమాలు అటుడుగుతుంటే రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేల్ తీసుకుని వాయించినట్లుగా మోడీ వైఖరి ఉందని విమర్శించారు. గత పది సంవత్సరాల కాలంలో మోదీ విధానాల వల్ల వచ్చిన అసంతృప్తిని పోరాటాల వైపుకు రానివ్వకుండా మతాల పేరుతో పబ్బం గడుపుకుంటాన్నరన్నారు. అఖిల పక్షాల ఆధ్వర్యంలో జరిగే ఫిబ్రవరి 16 సమ్మెను స్వచ్చంధంగా ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బోళ్ల ప్రసాదరావు, మండేపూడి గోర్కె, గవీదు సైదులు, బూర్గుల అప్పారావు, ఉదారపు నాగేశ్వరావు, గారపాటి వెంకటేశ్వరరావు, భద్రునాయక్, ఆకెన పవన్తోదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ప్రతిభాపాటవ పరీక్ష



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఖమ్మంవారి సహకారంతో, ఖమ్మం డిఇఓ మార్గదర్శకంలో, డి సి ఈ బి ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పరీక్ష మంగళవారం మండల స్థాయిలో నిర్వహించబడిందని పరీక్ష కన్వీనర్,జెడ్ పి హెచ్ ఎస్ ఏన్కూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సైదయ్య తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వేణుమాధవ్ పాల్గొని ఇలాంటి ప్రతిభా పరీక్షలు రానున్న పరీక్షలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఈ పరీక్షలో ప్రథమ స్థానంలో సిహెచ్ ఆకర్షదీపిక జడ్పిహెచ్ఎస్ ఏనుకూరు, ద్వితీయ స్థానంలో జి కళ్యాణ్ జడ్పిహెచ్ఎస్ ఏనుకూరు, తృతీయ స్థానంలో ఎం అరవింద్ జడ్.పి.హెచ్.ఎస్ తిమ్మారావుపేట లు ఉన్నారు .వీరికి 18వ తేదీ ఖమ్మంలో జిల్లా స్థాయి పరీక్ష నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వర్ధినియా, రాఘవరావు, బి.వి, రామారావు, సుభాషిని ,వీరయ్య, శ్రీరాములు, చంద్రిక ,రమేష్ పాల్గొన్నారు.

# సఖిజాతీయ మహిళా మండలి నేషనల్ కో- కన్వీనర్గా దండమూడి గిరిజ



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం** నగరంలో 27 డివిజన్ శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో జరిగిన సఖిజాతీయ మహిళా మండలి సమావేశంలో దండమూడి గిరిజను సఖిజాతీయ మహిళా మండలి నేషనల్ కో- కన్వీనర్ గా సంస్థ ఫౌండర్ %డ% చైర్మన్ నరాల సత్యనారాయణ నియమించారు . 27వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్ శుభాకాంక్షలు తెలిపారు . నూతనంగా నియమించబడ్డ నేషనల్ కో- కన్వీనర్ దండమూడి గిరిజ బేద బుడగ సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలుగా ఆ తర్వాత జిల్లా గౌరవ అధ్యక్షురాలుగా ఉన్నారని . స్వచ్ఛభారత్ మరియు కరోనా టైంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని , నిరుపేద మహిళలకు అండగా ఉంటూ సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తూ వారి మనలను పొందుతున్నారని చిట్టి పొట్టి తగాదాలతో భార్యాభర్తలు విడిపోవడం వచ్చిన సమయంలో కూడా వారికి నచ్చచెప్పి కౌన్సిలింగ్ ఇప్పించి కలిపిన దాఖలు కూడా ఉన్నాయి అన్నారు . ఎన్నో కుటుంబాలను నిలబెట్టారని పేర్కొన్నారు . ఇప్పటికీ 27వ డివిజన్లో మహిళలకు ఏ సమస్య వచ్చినా వారి ఇంటి డోర్ తడతార న్నారు. నన్ను గుర్తించి ఈ బాధితులు అప్పజెప్పినందుకు సఖిజాతీయ మహిళా మండలి సంస్థ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు .

# నిరుద్యోగంతో తిరోగమనం వైపు దేశం అడుగులు

**వికాస జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ప్రజా వ్యతిరేక, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి16న తలపెట్టిన కార్మిక సమ్మె, భారత్ గ్రామీణ బందును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతి రావు పిలుపునిచ్చారు. పెనుబల్లి మండలంలోని మండల పాడు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేసి జనరల్ భాడి సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా గాయం తిరుపతిరావు మాట్లాడుతూ మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిందని ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యంతో నిరుద్యోగ రేటు పెరిగి తిరోగమనం వైపు దేశం అడుగులు వేసిందని దీనికీ ప్రధాన కారణం బీజేపీ ప్రభుత్వం మోదీ నిరంకుశ విధానాలేనని ధ్వజమెత్తారు. మోదీ విధానాలన్నీ కార్పొరేట్ అనుకూల విధానాలే తప్ప దేశ ప్రగతికి ఉపాధి కల్పన కాంక్షించే విధానాలు కావని వారు ఆరోపించారు. అందుకే ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొంటారని వారు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా 16వ తారీకు జరగబోయే కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో సామాన్య ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు మహిళలు, వ్యవసాయ కూలీలు, కార్మికులు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మె విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కర్రి రామారావు, గాయం రమేష, నల్లిపోయిన వెంకటేశ్వరరావు, మామిళ్ళ వైకుంఠ రావు, గోసు నరసింహారావు, గాయం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# లుర్దు మాత చర్చి ప్రతిష్ఠ మొదటి మహోత్సవం ముగిసిన వేడుకలు





రఘునాథ పాలెం సూర్య మేజర్ న్యూస్: రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో లుర్దు మాత చర్చి ప్రతిష్ట మొదటి మహోత్సవం ముగిసిన వేడుకలు సందర్భంగా చర్చి కాంట్రాక్టర్ మరియు హెూలీ స్పిరిట్ సంస్థ అధినేత పూసలపూడి రమేష్ దంపతులను బిషప్ మైపాల్ పాల్ ( విశ్రాంతి పీఠాధిపతులు ) , గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్ మరియు కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు . ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకుని అహర్నిశలు శ్రమించి చర్చిని ఎంతో అద్భుతంగా , ఆకర్షణీయంగా అతి తక్కువ సమయంలో త్వరగా పూర్తి చేసినందుకు అభినందించారు .